జగన్ ప్రతిపాదించిన కొత్త రాజధాని ఆలోచనను రాష్ట్ర ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. సొంత పార్టీ నేతలు, కార్యకర్తల నుంచే వ్యతిరేకత వ్యక్తమవుతోంది. మూడు రాజధానుల నిర్ణయాన్ని ప్రజలు ఇప్పటికే తిరస్కరించారు. అభివృద్ధికి అడ్డుగా నిలిచే జగన్ విధానాలను ప్రజలు ఇక సహించరు.



ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ

శనివారం 02.05.2026

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 34 సంచిక - 10 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00

# కార్మికుల కోసం ఇక లేబర్ అడ్డాలు



**కార్మికుడి కష్టంలాగే రాష్ట్రాభివృద్ధికి శ్రమిస్తున్నాం**

**డిసెంబరు నాటికి బందరు పోర్టు పూర్తయ్యేలా కృషి**

**పోలవరంతో కృష్ణా డెల్టాకు నీటి ఎద్దడి లేకుండా చర్యలు**

**కృష్ణా జిల్లా పమిడిముక్కల ప్రజావేదిక సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

**మే డేను పురస్కరించుకుని శ్రమశక్తి పురస్కారాలు అందించిన సీఎం**

**పామర్రు(జర్నలిస్ట్ ఫైల్)** : కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్రంలో లేబర్ అడ్డాలను ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. తొలివిడతలో వివిధ నగరాలు, పట్టణ ప్రాంతాల్లో 15 చోట్ల ఈ లేబర్ అడ్డాల నిర్మాణం చేపడతామని ఆయన స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా పమిడిముక్కల వద్ద ఏర్పాటు చేసిన ప్రజా వేదిక సభకు హాజరైన సీఎం అత్యుత్తమ సేవలు అందించిన కార్మికులకు, ఉత్తమ యాజమాన్యాలకు శ్రమశక్తి పురస్కారాలను అందజేశారు. అనంతరం ప్రజలను, కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. లేబర్ అడ్డాలను స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లుగా అభివృద్ధి చేస్తామని అన్నారు. పని లేని రోజు ఈ కేంద్రాల్లో నైపుణ్యం పెంచుకునేలా శిక్షణ ఇస్తామని వివరించారు. అత్యాధునిక పనిముట్లతో తొలిదశలో 15 నగరాల్లో లేబర్ అడ్డాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. అచ్యుతాపురం, గుంటూరు, కర్నూలుతో పాటు శ్రీసిటీతో పాటు అమరావతిలోనూ కొత్తగా ఈఎస్ఐ ఆస్పత్రులు ఏర్పాటు చేస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. కార్మికుడి కష్టం లాగే రాష్ట్రాభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నామని సీఎం వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఏపీకి పునర్వైభవాన్ని తీసుకు వస్తామని స్పష్టం చేశారు. కూటమి ప్రజా ప్రభుత్వానికి మద్దతు తెలిపిన పేదల రుణం తీర్చుకునేందుకు రాత్రీ పగలు శ్రమిస్తున్నామని అన్నారు. తెలుగు దేశం పార్టీ గుర్తులోనే నాగలి, కార్మికుడు, గుడిసె లాంటి చిహ్నాలు ఉన్నాయని.. పసుపు రంగు శుభసూచకమని ఆయన వివరించారు. కార్మికుల పిల్లలూ పరిశ్రమలు స్థాపించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్టు సీఎం తెలిపారు. కార్మిక సంక్షేమ పథకాలకు మళ్లీ జీవం పోశామని ముఖ్యమంత్రి తెలిపారు. నిర్మాణ రంగంలో ఉన్న కార్మికుడి వివాహ ఖర్చుకు రూ.25 వేలు ఇస్తున్నామని.. కార్మికుడి కుమార్తెకు కూడా ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. వారికి సంతానం కలిగితే రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తున్నామని అన్నారు. సాధారణ మరణానికి రూ.60 వేలు...అంత్యక్రియలకు రూ.20 వేలు అందిస్తామన్నారు. వివాదాల పరిష్కారానికి 4 కార్మిక కోర్టులు అందుబాటులో ఉన్నాయన్నారు.

**త్వరలో బందరు పోర్టు కార్యకలాపాలు** : ప్రజా ప్రభుత్వం పాలనలో ప్రజల సంతోషాన్ని చూసి కష్టాన్ని మర్చిపోతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. పెన్షన్ల పంపిణీని భారంగా చూడటం లేదని బాధ్యతగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 62.47 లక్షల మందికి ప్రతీ నెలా అందిస్తున్నామని గడచిన 22 నెలల్లో రూ.63 వేల కోట్లకు పైగా ఖర్చు చేశామన్నారు. ప్రతీ నెలా రూ.2,721 కోట్ల చొప్పున ఏడాదికి రూ.33 వేల కోట్లు మేర వ్యయం చేస్తున్నామని దేశంలోని ఏ రాష్ట్రంలోనూ ఇంత పెద్దమొత్తంలో సంక్షేమం కోసం ఖర్చు చేయటం లేదన్నారు. గత పాలకుల నిర్వాకం కారణంగా పోలవరం డయాఫ్రామ్ వాల్ దెబ్బతిందని ప్రస్తుతం వెయ్యి కోట్లతో నిర్మాణం పూర్తి చేశామని అన్నారు. 2027 పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామన్నారు. కృష్ణా పుష్కరాల నాటికి కృష్ణా జిల్లాకు నీటి ఎద్దడి లేకుండా చేస్తామని వివరించారు. 13 ఏళ్ల క్రితం నిర్మించిన పట్టి సీమ ఎత్తిపోతలతో కృష్ణా డెల్టాకు నీటి ఎద్దడి లేకుండా పంటలు వస్తున్నాయని తెలిపారు. బందరు పోర్టుకు 2014లో భూసేకరణ చేశామని..గత పాలకులు 2019లో టెండర్లు రద్దు చేసి గందరగోళం సృష్టించారని అన్నారు. ప్రస్తుతం బ్రేక్ వాటర్, డ్రెడ్జింగ్, ఆఫ్ షోర్ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ కు బందరు పోర్టు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ముఖ్యమంత్రి వివరించారు. హైదరాబాద్– మచిలీపట్నం హైవే ఎక్స్ ప్రెస్ రోడ్డుగా అభివృద్ధి చెందుతోందని అన్నారు. భారత్ మాలా పరియోజన కింద కేంద్రం రూ.574 కోట్లతో రోడ్లను విస్తరిస్తోందని అన్నారు. మచిలీపట్నం బైపాస్ రోడ్డు 2 లేన్ల నుంచి 6 లేన్లుగా నిర్మించటంతో పాటు బీచ్ రోడ్డును కూడా విస్తరిస్తున్నామని అన్నారు. విశాఖకు గూగుల్ లాంటి అతిపెద్ద పెట్టుబడి వచ్చిందని త్వరలో రిలయన్స్ కూడా 17 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందన్నారు.

**గొడ్డలి పార్టీకి మానసిక సమస్యలు** : విపక్షంలో ఉన్నది వైసీపీ కాదని గొడ్డలి పార్టీ అని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. నేర ప్రవృత్తిలో ఉన్న వ్యక్తులు రాజకీయాలకు పనికిరారని అన్నారు. వైసీపీ అధినేతకు మానసిక సమస్య ఉందని.. ప్రజా ధనంతో ప్రజా వేదికను నిర్మిస్తే రెండు గంటల్లో కూల్చేశారని అన్నారు. తాము అభివృద్ధి చేస్తే ఆ పార్టీ అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక గడచిన 22 నెలలుగా విధ్వంసమైన వ్యవస్థల్ని పునర్నిర్మిస్తూ ఏపీకి పునర్వైభవం తీసుకువస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టు గానే విద్యుత్ ఛార్జీలను తగ్గిస్తున్నామని...విద్యుత్ ఛార్జీలను పెంచబోమని మరోమారు స్పష్టం చేశారు. గత పాలకులు 9 సార్లు ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపారని అన్నారు. ప్రజా ప్రభుత్వం చాలా పారదర్శకంగా పనిచేస్తోందని.. ప్రజలు ఇచ్చే సహకారమే పెద్ద శక్తిగా సుపరిపాలన అందిస్తున్నట్టు తెలిపారు. పంచాయితీరాజ్ లో పవన్ కల్యాణ్ మార్పులు తెచ్చారని..

మిగతా 2లో...

## ప్రభుత్వ పాఠశాలల ప్రతిభ అద్భుతం



- **ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభపై పీవీయన్ మాధవ్ హర్షం**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : ఈ ఏడాది పదో తరగతి (ఎస్-ఎస్సీ) ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కనబరిచిన ప్రతిభపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీయన్ మాధవ్ హర్షం వ్యక్తం చేశారు. విద్యా రంగంలో ఇది ఒక సానుకూల పరిణామమని ఆయన పేర్కొన్నారు.

గతేడాది 81.1 శాతం ఉత్తీర్ణత నమోదు కాగా, ఈ సంవత్సరం అది 85.25 శాతానికి పెరగడం గమనార్హమని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం 72.8 నుంచి 78.39 శాతానికి పెరగడం అభినందనీయమన్నారు. ఇది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొన్నారు.

ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు సమానంగా మంచి ఫలితాలు సాధించినప్పటికీ,

మిగతా 2లో...

## పశ్చిమ బెంగాల్‌లో మళ్లీ పోలింగ్



- **బెంగాల్‌లోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్.. ఈసీ సంచలన నిర్ణయం**

**న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్)** : పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో కొన్నిచోట్ల అవకతవకలు జరిగినట్టు వచ్చిన ఫిర్యాదులపై భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. రెండు నియోజకవర్గాల్లోని 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్ నిర్వహించాలని నిర్ణయించింది.

మిగతా 2లో...

## మే నెలలో వింత వాతావరణం



- **ఒకవైపు వానలు.. మరోవైపు వేడి.. మిశ్రమ ఉష్ణోగ్రతలు : ఐఎమ్‌డి**

**న్యూఢిల్లీ (జర్నలిస్ట్ ఫైల్)** : మే నెలలో ఎండలు–వానలు.. ఇలా మిశ్రమ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఎల్‌నినో బలపడుతుండడం వల్లే వాతావరణంలో విపరీతమైన మార్పులు సంభవిస్తున్నాయని ఐఎండి తెలిపింది. ఇక మే నెలలో సాధారణం కంటే ఎక్కువ వం–ర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని

మిగతా 2లో...

## విద్యాశాఖపై పవన్ ప్రశంసలు

**కూటమి ప్రభుత్వ సంస్కరణల వల్లే మెరుగైన ఫలితాలు వచ్చాయని వ్యాఖ్య**

**విద్యాశాఖ మంత్రిగా లోకేష్ ప్రణాళికలను ప్రశంసించిన పవన్**

**ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం పెరగడంపై హర్షం**

**విజయం వెనుక ఉన్న ఉపాధ్యాయులకు, అధికారులకు అభినందనలు**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : ఏపీలో పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరగడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం విద్యాశాఖలో చేపడుతున్న సంస్కరణల వల్లే ఈ అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయని ఆయన అన్నారు.

ఈ ఏడాది ఉత్తీర్ణత శాతం సుమారు 4 శాతం మేర మెరుగుపడిందని పవన్ కల్యాణ్ గుర్తుచేశారు. విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ అమలు చేస్తున్న ప్రణాళికలు ప్రశంసనీయమని కొనియాడారు. మెగా పేరెంట్–టీచర్స్ మీట్, పరీక్షలకు ముందు ప్రవేశపెట్టిన 100 రోజుల ప్రణాళిక వంటి కార్యక్రమాలు మంచి ఫలితాలను ఇచ్చాయని వివరించారు.

ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతం గణనీయంగా పెరిగిందని పవన్ పేర్కొన్నారు. గత ఏడాది 72.8 శాతంగా ఉన్న ఉత్తీర్ణత, ఈ ఏడాది 78.39 శాతానికి పెరగడం ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఈ విజయం వెనుక అవిశ్రాంతంగా కృషి చేసిన ఉపాధ్యాయులకు, విద్యాశాఖ అధికారులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. రాష్ట్రంలో పదో తరగతి విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించడాన్ని ప్రశంసిస్తూ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన ట్వీట్‌పై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఇది మనందరి విజయమని పేర్కొన్న లోకేశ్.. అందరి సహకారంతో విద్యాశాఖను దేశానికే రోల్ మోడల్‌గా నిలుపుతానన్నారు. "పదో తరగతిలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా అభినందించిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు.

మిగతా 2లో...

## కమర్షియల్ గ్యాస్ ధర పెంపు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులతో అంతర్జాతీయంగా ఇంధన ధరలు మండిపోతున్న వేళ కమర్షియల్ గ్యాస్ వినియోగదారులకు చమురు సంస్థలు భారీ షాక్ ఇచ్చాయి. 19 కిలోల కమర్షియల్ గ్యా+ సిలిండర్ ధరను ఏకంగా 993 రూపాయల మేర పెంచుతూ చమురు సంస్థలు నిర్ణయం తీసుకున్నాయి. అయితే గృహ వినియోగానికి వాడే డొమెస్టిక్ వంట గ్యాస్ సిలిండర్ ధరల్లో ఎలాంటి మార్పు లేదని అధికారిక వర్గాలు స్పష్టంచేశాయి. ఈ ఏడాది కమర్షియల్ సిలిండర్ ధరల్లో ఇది వరుసగా మూడోసారి పెంపు కావడం ఆందోళన కలిగిస్తోంది. మార్చి 7న రూ.144, ఏప్రిల్ 1న రూ.200 పెంచిన చమురు సంస్థలు.. ఇప్పుడు భారీగా రూ.993 పెంచడం వ్యాపార రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న వ్యాపారులు ఈ పెంపుతో ధరలు పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది

కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరలు పెరగడంతో చిన్న, మధ్య తరహా వ్యాపారాలపై నేరుగా ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా హోటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు, టీ స్టాళ్లు వంటి వ్యాపారాలు ఈ పెంపుతో ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. గ్యాస్ ఎక్కువగా వినియోగించే హోటళ్లు, టిఫిన్ సెంటర్లు ఖర్చులు గణనీయంగా పెరిగాయి. ఒక సిలిండర్ ధర పెరగడం అంటే నెలకు వేల రూపాయల అదనపు వ్యయం.

ఖర్చులు పెరగడంతో వ్యాపారులు ఇడ్లీ, దోసె, కర్రీలు వంటి ఆహార పదార్థాల ధరలను పెంచాల్సి వస్తోంది. దీంతో వినియోగదారులపై భారం పడుతోంది. ధరలు పెంచితే కస్టమర్లు తగ్గే అవకాశం ఉండటంతో వ్యాపారుల లాభాలు తగ్గుతున్నాయి. పెద్ద హోటళ్లు కొంతవరకు భరించగలిగినా, చిన్న టీ స్టాళ్లు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మాత్రం నష్టాల్లోకి వెళ్లే ప్రమాదం ఉంది. కొంతమంది వ్యాపారులు ఇండక్షన్ స్టవ్స్, ఎలక్ట్రిక్ కుకింగ్ వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ విద్యుత్ ఖర్చులు కూడా పెరగడం మరో సమస్య. గ్యాస్ ధరల పెంపు వల్ల మొత్తం ఆహార రంగంలో ధరలు పెరిగి, ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపుతోంది. ఇది సాధారణ ప్రజల ఖర్చులను పెంచుతోంది. మొత్తం మీద, కమర్షియల్ గ్యాస్ ధరల పెంపు వ్యాపారాల ఖర్చులను పెంచి, చివరకు వినియోగదారుల జేబుపై కూడా భారం మోపుతోంది.

## గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్

- **సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఐ కేర్ సెంటర్ ప్రారంభం**
- **ఐ కేర్ సెంటర్ ఏర్పాటుకు సహకరించిన సువెన్ లైఫ్ సైన్సెస్ చైర్మన్ వెంకట్ జాస్తికి ముఖ్యమంత్రి అభినందన**



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్)** : కృష్ణా జిల్లా గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ఫౌండర్ చైర్మన్ జీఎన్ రావులతో కలిసి ఈ ఐ కేర్ సెంటర్ ను సీఎం ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి ఆస్పత్రులు స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగకరమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ ఐ కేర్ సెంటర్ ఏర్పాటుకు సహకారం అందించిన సువెన్‌లైఫ్ సైన్సెస్ సంస్థ చైర్మన్ జాస్తి వెంకట్ ను సీఎం అభినందించారు. సమాజానికి తిరిగి ఇవ్వాలన్న లక్ష్యంతో జాస్తి వెంకట్ ఈ ఐ కేర్ సెంటర్ కు ఆర్థిక సహకారాన్ని అందించారని, ఈ ప్రాంతంలో పేదలకు సైతం ఉత్తమ నేత్ర వైద్యం అందుతుందని సీఎం అన్నారు. ఈ ఐ కేర్ సెంటర్ కు ఏడాదికి 50 వేల మంది అవుట్ పేషెంట్లను పరీక్షించే అవకాశం ఉందని 5 వేల వరకూ శస్త్ర చికిత్సలు నిర్వహించే సామర్థ్యంతో ఏర్పాటు చేయటం సంతోషదాయకమని ముఖ్యమంత్రి అన్నారు. ఏపీ తెలంగాణా, కర్ణాటక, ఒడిశా రాష్ట్రాల్లో సేవలందిస్తున్న ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ లాభాపేక్ష లేకుండా సేవలందిస్తోందని సీఎం కొనియాడారు. ప్రజలకు సంక్షేమం– అభివృద్ధితో పాటు ఆరోగ్యానికి కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు.

మిగతా 2లో...

## ఏపీ ప్రజలకు చేరువగా అత్యుత్తమ వైద్యం

- **బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి బాలకృష్ణ భూమిపూజ**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్)** : అమరావతిలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణానికి ఆ సంస్థ చైర్మన్ నందమూరి బాలకృష్ణ భూమిపూజ చేశారు. రాజధాని అమరావతిలో సుమారు రూ.750 కోట్లతో నిర్మిస్తున్న 1000 పడకల బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి నిర్మాణం పూర్తయ్యాక ఆంధ్రప్రదేశ్ లో క్యాన్సర్ బాధితులకు అత్యుత్తమ వైద్యసేవలు అందుబాటులోకి వస్తాయి. దీనిద్వారా మొదటి దశలో 500 పడకలు అందుబాటులోకి వస్తాయి.

బసవతారకం హాస్పిటల్ నిర్మాణం పూర్తయితే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు, క్యాన్సర్ పేషంట్‌లకు వైద్యసేవలు మరింత చేరువ కానున్నాయి. ఈ సందర్భంగా అమరావతి మహిళలు బాలకృష్ణను కలిసి అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వ అరాచక పాలనలో తాము పడిన ఇబ్బందులను మహిళలు బాలయ్యకు వివరించారు. బాలకృష్ణ స్పందిస్తూ పార్లమెంటులో చట్టం అయినందున ఇక ఏ దుష్టశక్తి అమరావతి రాజధానిని అడ్డుకోలేదని అన్నారు. మీ త్యాగాల వల్లే ఈరోజు అమరావతి రాజధాని కల సాకారమవుతుందని బాలకృష్ణ కొనియాడారు.

## నేడు మీ ఫోన్‌కు అలర్ట్.. ఎందుకంటే..?



**దిల్లీ (జర్నలిస్ట్ ఫైల్)** : జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ఆధ్వర్యంలో శనివారం దేశవ్యాప్తంగా సెల్ బ్రాడ్‌కాస్ట్ అలర్ట్ వ్యవస్థ పరీక్షను నిర్వహించనున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, రాజధాని నగరాల్లో ఈ పరీక్ష చేపట్టనున్నారు. సరిహద్దు ప్రాంతాలు, ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లో దీనికి మినహాయింపునిచ్చారు. పరీక్ష సమయంలో ప్రజలకు తమ మొబైల్ ఫోన్లలో అత్యవసర అలర్ట్ నోటిఫికేషన్ వస్తుంది. గట్టిగా శబ్దం లేదా వైబ్రేషన్‌తో ఇది రావచ్చు. అలర్ట్ వ్యవస్థ సమర్థతను పరీక్షించేందుకు పంపించే సందేశం ఇదని.. ఎలాంటి అత్యవసర పరిస్థితి లేదని అధికారులు వివరించారు. అత్యవసర సమయాల్లో కీలక సమాచారాన్ని వేగంగా ప్రజలకు చేరవేయడమే దీని ప్రధాన ఉద్దేశం.

## కార్మికుల కోసం ఇక లేబర్ అడ్డాలు



(మొదటి పేజీ తరువాయి)

విద్యా వ్యవస్థలో మంత్రి లోకేష్ సంస్కరణలు తెచ్చి పదో తరగతిలో విద్యార్థులు మంచి ఫలితాలను సాధించేలా చేశారని అన్నారు. ఇక నుంచి ప్రతీ సమావేశంలోనూ ఎమ్మెల్యేల పనితీరుపై ప్రజల నుంచి సమాచారం అడుగుతామని సీఎం అన్నారు. టీమ్ లీడర్ గా ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరిస్తేనే మొత్తంగా ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమానికి మంత్రులు కొల్లు రవీంద్ర, వాసంశెట్టి సుభాష్, ఎంపీ బాలశౌరి తదితరులు హాజరయ్యారు.

## విద్యాశాఖపై పవన్ ప్రశంసలు

(మొదటి పేజీ తరువాయి)

పవనన్నా ఇది మనందరి విజయం. టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు, విద్యాశాఖ, ప్రభుత్వం సమష్టి కృషి. మీ ప్రోత్సాహం, అందరి సహకారంతో మన విద్యాశాఖను దేశానికే రోల్ మోడల్‌గా నిలుపుతాను" అని పేర్కొన్నారు.

## గుడ్లవల్లేరులో ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్




(మొదటి పేజీ తరువాయి)

గత బడ్జెట్ కంటే ఈసారి వైద్యారోగ్యానికి రూ.19,305 కోట్లను కేటాయించామని తెలిపారు. కంటి చికిత్సల విషయంలో శ్రద్ధ తీసుకుంటూ ఈ ఏడాది 4 లక్షల కేటరాక్ట్ సర్జరీలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. పాఠశాల విద్యార్థులకు కూడా ఐ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని సీఎం వివరించారు. ప్రభుత్వం చేపట్టిన సంజీవని ప్రాజెక్టు ద్వారా ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులతో మెరుగైన వైద్య సేవలు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు సీఎం తెలియచేశారు. అంతకు ముందు ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ ప్రతినిధులు ఐ కేర్ సెంటర్ లోని వివిధ విభాగాలను ముఖ్యమంత్రికి వివరించారు. ఆస్పత్రిలోని ఆధునాతన కంటి పరీక్షా యంత్రం వద్ద సీఎం కంటిని వైద్యులు పరీక్షించారు. అనంతరం ఎల్వీ ప్రసాద్ ఐ కేర్ సెంటర్ లోని వైద్యులు, సిబ్బందితో పాటు సువెన్ లైఫ్ సైన్సెస్ చైర్మన్ జాస్తి వెంకట్ కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి గ్రూప్ ఫోటో దిగి ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు సత్యకుమార్ యాదవ్, స్థానిక శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలల ప్రతిభ అద్భుతం



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ గ్రామీణ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులతో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు. 596/600 మార్కులు సాధించడం ద్వారా వారు తమ ప్రతిభను మరోసారి నిరూపించారని తెలిపారు.

రాష్ట్రంలో 47 విద్యార్థులకు 598 రాగా, విశాఖకు చెందిన బాలిక జ్ఞానేశ్వరి కి 599 తో మట్నదటి స్థానం లో నిలిచిందని ఆనందం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

బాలురతో పోలిస్తే బాలికలు 5.22 శాతం అధిక ఉత్తీర్ణత సాధించి ముందంజలో నిలవడం సంతోషకరమని పేర్కొన్నారు.

రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో అమలు చేసిన 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక, విద్యా ప్రమాణాల పెంపుకు చేపట్టిన చర్యలు ఈ ఫలితాల్లో ప్రతిఫలించాయని మాధవ్ అభిప్రాయపడ్డారు.

భవిష్యత్తులో కూడా ఇలాంటి ఫలితాలు కొనసాగేందుకు ప్రభుత్వ పాఠశాలల బలోపేతంపై మరింత దృష్టి పెట్టాలని సూచించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహించడంతో పాటు, వెనుకబడిన వారికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.

ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తూ, వారి భవిష్యత్తు మరింత విజయవంతంగా ఉండాలని మాధవ్ ఆకాంక్షించారు.

## పశ్చిమ బెంగాల్‌లో మళ్లీ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

మగ్రహత్ పశ్చిమ్ నియోజకవర్గంలోని 11, డైమండ్ హార్బర్ నియోజకవర్గంలోని 4 పోలింగ్ బూత్‌లలో మే 2న రీపోలింగ్ జరుపనున్నట్టు ప్రకటించింది. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకూ పోలింగ్ జరుగుతుందని ఎన్నికల సంఘం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఈనెల 29న జరిగిన ఎన్నికలకు సంబంధించి 142–మగ్రహత్ పశ్చిమ్ ఏసీ, 143–డైమండ్ హార్బర్ ఏసీ పరిశీలకులు, రిటర్నింగ్ అధికారుల నుంచి అందిన సమాచారం ప్రకారం ప్రజాప్రాతినిధ్య చట్టం–1951లోని సెక్షన్ 58లోని సబ్ సెక్షన్ (2)కింద 15 పోలింగ్ బూత్‌లలో రీపోలింగ్‌కు ఎన్నికల కమిషన్ నిర్ణయించినట్టు ఈసీ తెలిపింది.

కాగా, రీపోలింగ్‌కు సంబంధించి పోలింగ్ ఏరియాల్లో విస్తృతమైన ప్రచారం జరపాలని, తాజా పోలింగ్‌కు సంబంధించిన సమాచారాన్ని అభ్యర్థులకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని సంబంధిత అధికారులను ఈసీ ఆదేశించింది. ఏప్రిల్ 29న పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల తుది విడత పోలింగ్ ముగిసింది. మే 4న ఫలితాలు వెలువడనున్నాయి.

## మే నెలలో వింత వాతావరణం

(మొదటి పేజీ తరువాయి)

ఐఎండి శుక్రవారం తెలిపింది. దేశవ్యాప్తంగా వర్షపాతం దీర్ఘకాల సగటు 110 శాతం నమోదయ్యే అవకాశం ఉంది. ఇది సగటు వర్షపాతం కంటే ఎక్కువ అని ఐఎండి తెలిపింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలు సాధారణం కంటే తక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది. అయితే, దక్షిణ భారతదేశం, ఈశాన్య– వాయువ్య భారతదేశంలోని కొన్ని ప్రాంతాలలో పగటిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. చాలా ప్రాంతాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# పేదల ముంగిటకే 'భరోసా':మంత్రి కందుల దుర్గేష్

- **నిడదవోలు పట్టణంలో స్వయంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు పంపిణీ చేసిన మంత్రి కందుల దుర్గేష్**
- **ఇంటింటికీ వెళ్లి అవ్వాతాతల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న మంత్రి దుర్గేష్**
- **నిడదవోలు నియోజకవర్గ వ్యాప్తంగా 34,326 మంది లబ్ధిదారులకు రూ. 15.14 కోట్ల పెన్షన్ల పంపిణీ..పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని వెల్లడి**



నిడదవోలు (జర్నలిస్ట్ ఫైల్) : నిడదవోలు నియోజకవర్గంలో మొత్తం 34,326 మంది లబ్ధిదారులకు రూ. 15.14 కోట్లను కూటమి ప్రభుత్వం పంపిణీ చేసిందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఎన్టీఆర్ భరోసా' పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కందుల దుర్గేష్ శుక్రవారం ఉదయాన్నే నిడదవోలు పట్టణంలోని బసివిరెడ్డిపేటలో పర్యటించారు. అధికారం అంటే హోదా కాదు, ప్రజలకు సేవ చేసే అవకాశమని చాటుతూ.. మంత్రి దుర్గేష్ స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి గడప గడపకూ పెన్షన్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అవ్వాతాతలతో, దివ్యాంగులతో ఆప్యాయంగా ముచ్చటించారు. వారి ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లు పెంచి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని, వృద్ధాప్యంలో తోడుగా, కష్టకాలంలో నీడగా.. అవ్వాతాతలకు సీఎం చంద్రబాబు నాయుడు పెద్ద కొడుకులా అండగా నిలుస్తున్నారని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఇటీవల తాళ్లపాలెంకు చెందిన వర వెంకటేశ్వరరావు మృతి చెందడంతో ఆయన భార్య వర విజయమ్మకు కొత్తగా ఒంటరి మహిళ పెన్షన్ ను మంత్రి దుర్గేష్ అందించారు.

నిడదవోలు రూరల్ మండలంలో 10092 మంది లబ్ధిదారులకు రూ. 4.45 కోట్లు, అర్బన్ లో 4137 మందికి రూ. 1.86 కోట్లు, పెరవలిలో 9993 మందికి రూ. 4.35 కోట్లు, ఉండ్రాజవరం మండలంలో 10104 మందికి రూ. 4.46 కోట్లు అందించామన్నారు. పేదల విద్య, వైద్యం మరియు ఆర్థికాభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, ప్రజల ముఖాల్లో చిరునవ్వు చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. పెన్షన్ అంటే కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు, పేదల ఆత్మగౌరవానికి ప్రభుత్వం ఇస్తున్న నిదర్శనం. ప్రతి గడపకూ అందుతున్న ఈ మొత్తం ఒక సామాజిక భద్రత అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ హామీల అమలు తద్వారా లబ్ధిదారులకు కలిగిన లబ్ధిని వివరించారు. అంతకుముందు నిడదవోలు పట్టణానికి చేరుకున్న మంత్రి దుర్గేష్ కు స్థానికులు ఘనస్వాగతం పలికారు. పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగింది.

# ఆర్టీసీ కార్మికుల సేవలు ప్రశంసనీయం

- **కార్మికుల కృషి సేవ రంగ బలానికి ఆధారం**
- **ఆర్టీసీ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
- **కార్మికుల శ్రమకు గౌరవం ఇస్తేనే భవిష్యత్తులోనూ నిబద్ధతతో సేవలు సాగుతాయి...మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** అంతర్జాతీయ కార్మిక దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని కార్మికులకు, ముఖ్యంగా ఆర్టీసీ కార్మికులకు మంత్రి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసి, రాయచోటిలోని క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల అంకితభావంతో చేసిన సేవలను మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ, ఎండలు, వర్షాలు లెక్కచేయకుండా ప్రజలకు నిరంతరం సేవలందిస్తున్న ఆర్టీసీ సిబ్బంది కృషి ప్రశంసనీయం అన్నారు. ప్రయాణికుల భద్రత, సమయపాలనలో ఆర్టీసీ కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.

కార్మికుల శ్రమ దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది అని మంత్రి తెలిపారు. వ్యవసాయం నుంచి పరిశ్రమల వరకు ప్రతి రంగంలో కార్మికులే ప్రధాన శక్తిగా నిలుస్తున్నారని అన్నారు. కార్మికుల హక్కులు, సంక్షేమం, భద్రత కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని స్పష్టం చేశారు.

రక్షణ సేదంగా మారి ఆరోగ్యాలను అభివృద్ధి చేసే కార్మిక శక్తికి వందనం తెలుపుతూ, మండుటెండ, చలి, వర్షం వంటి ప్రతికూల పరిస్థితుల్లోనూ అలుపెరగక పని చేసే కార్మికుల త్యాగాలు స్మరణీయమన్నారు. శ్రమిక వర్గం హక్కులు, సాధించిన విజయాలను స్మరించుకునే రోజు మే డే అని పేర్కొన్నారు.

శ్రమ దోపిడీ వ్యతిరేక పోరాటాల ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెలిసిందని, కార్మికుల ఐక్యత, శ్రమ గౌరవాన్ని చాటిచెప్పే వేడుక మే డే అని తెలిపారు. దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టే శక్తి కార్మిక వర్గమని స్పష్టం చేశారు.

కార్మిక సంక్షేమం కోసం ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని మంత్రి తెలిపారు. నైపుణ్య శిక్షణ కేంద్రాలు, వైద్య సేవలు, బీమా పథకాలు, ఉపాధి అవకాశాల పెంపు వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. నిర్మాణ రంగ కార్మికులకు భద్రత కల్పించేందుకు తీసుకున్న నిర్ణయాలు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని తెలిపారు.


చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రతి నెల జీతాలు, పెన్షన్లు సమయానికి చెల్లించే విధానం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. కార్మికుల కుటుంబాలకు భద్రత కల్పించేందుకు సంక్షేమ బోర్డులు, బీమా పథకాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కార్మికుల క్షేమం, గౌరవం ప్రతి ఒక్కరి బాధ్యత అని మంత్రి స్పష్టం చేశారు. సమానత్వం, హక్కులు ప్రతి కార్మికుడికి అందాలని, దేశం అభివృద్ధి చెందాలంటే కార్మికుడు అభివృద్ధి చెందాల్సిందేనని అన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలోని సమస్త కార్మిక సోదర సోదరీమణులకు మంత్రి మరోసారి అంతర్జాతీయ కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమాభివృద్ధి ఫలాలు

- **యువతకు ఉద్యోగ-ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం**
- **రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**



**విజయవాడ (జర్నలిస్ట్ ఫైల్) :** కృష్ణా జిల్లా మొవ్వ మండలం కారకంపాడు గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొన్నారు.

ఉదయం 7 గంటలకే కారకంపాడు గ్రామంలో ఇంటింటికి వెళ్లి వృద్ధులు, అవ్వాతాతలను పలకరిస్తూ, వారి కుటుంబ యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితులు, గ్రామ సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకే రోజు పెన్షన్ పెంపు నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా అత్యధికంగా సామాజిక పింఛన్లు అందిస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని పేర్కొన్నారు. గత ప్రభుత్వం రూ.1,000 పెంచడానికి ఐదేళ్లు సమయం తీసుకుందని, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్ధులు, వితంతువులకు రూ. 3 వేల నుంచి రూ. 4 వేల వం-వరకు, మంచానికే పరిమితమైన వారికి రూ. 5 వేల నుంచి రూ. 10 వేల, రూ. 15 వేల వరకు పింఛన్లు పెంచి అందిస్తున్నామని తెలిపారు.

పేదల ముఖాల్లో చిరునవ్వు చూడడమే తమ ప్రభుత్వానికి సంతృప్తినిస్తోందని పేర్కొన్నారు. కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి 'తల్లికి వందనం' పథకం అమలు చేస్తున్నామని, సుమారు 17 వేల ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ప్రపంచ దిగ్గజ సంస్థలు సుమారు రూ. 8 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టగా, దాని ద్వారా 7 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఏర్పడ్డాయని చెప్పారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ పంపిణీ, రైతులకు అన్నదాత సుఖీభవ, ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం వంటి కార్యక్రమాలు అమలు తెలిపారు.

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, విద్యార్థులకు నూతన విద్యా విధానం ద్వారా విద్యాభివృద్ధి, పలు సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటికి ఏడాదికి సుమారు రూ. 42 వేల విలువైన ప్రయోజనాలు అందిస్తున్నామని వివరించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ప్రజలకు మేలు చేయాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం మంచి పాలన అందిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, కొలుసు నితిన్ కృష్ణ, గ్రామ సర్పంచ్ ఎన్. సునీల్ కుమార్ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, సామాజిక పింఛన్ల లబ్ధిదారులు, వారి కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గుంటూరు పశ్చిమంలో 26 డివిజన్లలో చలివేంద్రాలు ఏర్పాటు

- **టీడీపీ కార్యాలయం వద్ద చలివేంద్రం ప్రారంభం.. 18 చోట్ల ప్రారంభం, త్వరలో మరో 8 చోట్ల ఏర్పాటు**



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు మండుతున్న ఎండల నుండి ఉపశమనం కల్పించేందుకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే ఉ తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు గళ్లా మాధవి ఆధ్వర్యంలో చలివేంద్రాల ఏర్పాటు కార్యక్రమం ప్రారంభమైంది. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గళ్లా మాధవి, గుంటూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావులు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్లా మాధవి మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలు తీవ్ర ఎండలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికీ చల్లని తాగునీరు అందుబాటులో ఉండేలా నియోజకవర్గ వ్యాప్తంగా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టామని పేర్కొన్నారు.

అదే విధంగా శుక్రవారం (మే 1వ తేదీ) నుండి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో మొత్తం 18 చోట్ల చలివేంద్రాలను ప్రారంభించినట్లు తెలిపారు. రాబోయే రెండు, మూడు రోజుల్లో మరో 8 చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేసి, మొత్తం 26 డివిజన్లలో ప్రజలకు సేవలు అందించనున్నట్లు వెల్లడించారు.

అలాగే ప్రజలకు మరింత ఉపశమనం కలిగించేలా వారంలో 3రోజులు మంచినీటితో పాటు మజ్జిగను చలివేంద్రాల వద్ద అందుబాటులో ఉంచనున్నట్లు ఎమ్మెల్యే గళ్లా మాధవి తెలిపారు. ఎండల బారిన పడకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, చలివేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైద్య సేవ బకాయిల చెల్లింపు

- **ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలకు రూ.501 కోట్లు చెల్లింపు**

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్టు అనుబంధ ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు కూటమి ప్రభుత్వం బకాయిల్లో ఇప్పటివరకు రూ. 501 కోట్ల వరకు చెల్లించింది. పెండింగులో ఉన్న మొత్తంలో 'ట్రై-పార్టీ బిల్ డిస్కౌంటింగ్ అగ్రిమెంట్ (టీబీడీఏ) విధానంలో రూ. 1,000 కోట్లు చెల్లించాలని కూటమి ప్రభుత్వ నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఎన్టీఆర్ వైద్యా సేవా ట్రస్టు, ఆసుపత్రుల యాజమాన్యాల మధ్య కుదిరిన ఒప్పందాలు అనుసరించి గత సోమవారం నుంచి చెల్లింపులు జరుగుతున్నాయి. మొత్తం 278 ఆసుపత్రుల యాజమాన్యాలకు కలిపి రూ. 501 కోట్ల వరకు చెల్లింపులు జరిగినట్లు ఎన్టీఆర్ వైద్యా సేవా ట్రస్టు ఇంఛార్జి సీఈఓ, డైరెక్టర్ ఆఫ్ సెకండరీ హెల్త్ చక్రధరబాబు నేడొక ప్రకటనలో తెలిపారు. బిల్ డిస్కౌంటింగ్ విధానంలో బకాయిలు పొందేందుకు 873కుగాను 531 ఆసుపత్రుల యాజమాన్యాలు దరఖాస్తు చేశాయి. వీటిలో 336 దరఖాస్తుల పరిశీలన పూర్తయింది. బకాయిలపై ఆసుపత్రుల యాజమాన్యాలకు కూటమి ప్రభుత ప్వం ఇచ్చిన హామీ మేరకు చెల్లింపులు జరుగుతున్నాయి.

## పేదలకు సాయం చేయడంలో సంతృప్తి ఉంటుంది



- **బీజేపీ మహిళా నాయకురాలు మండవ ఆదిలక్ష్మి**
- **పేద పిల్లలకు ఉచితంగా అన్నదానం**

**కాకుమాను(జర్నలిస్ట్ ఫైల్ ):** తనకు కలిగిన దానిలో కొంత పేద ప్రజలకు సాయం చేయడంలో తనకు సంతృప్తిని ఇస్తుందని బీజేపీ మహిళా నాయకురాలు మండవ ఆదిలక్ష్మి తెలిపారు. కాకుమాను మండలం పరిధిలోని కొమ్మూరు గ్రామంలో గల మదర్స నందు పేద వారికి మండవ ఆదిలక్ష్మి వారి కుటుంబ సభ్యులు సీతారామయ్య, సౌమ్య నెత్రుత్వం లో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులు స్వయంగా పిల్లలకు ఆహారాన్ని అందించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఆదిలక్ష్మి మరియు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమతో పాటు తోటి వారుకూడా సంతోషంగా ఉండాలని కోరుకుంటామన్నారు. అందుకే ఎదో ఒక రూపంలో సేవా కార్యక్రమం లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఖుద్దుస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, బీజేపీ ఆంధ్ర కోస్టల్ జోన్ ఇంచార్జ్ డా షేక్ అబ్దుల్ ఖుద్దుస్ మాట్లాడుతూ బీజేపీ మహిళా నాయకురాలు అయిన మండవ ఆదిలక్ష్మి తొలి నుండి సేవా భావం కలిగిన కుటుంబం అన్నారు. ఎవరు ఆపదలో ఉన్నారని తెలిసిన వెంటనే వారిని ఆదుకోవడానికి ఆదిలక్ష్మి ముందుంటారని అన్నారు. అను నిత్యం పేద వారికి ఎదో ఒక రూపం లో సహాయం చేయాలనే దృఢ సంకల్పంతో మదర్స విద్యార్థులకు అనేక పర్యాయలు ఆహారాన్ని అందజేశారన్నారు. నిత్యం సాయం చేస్తూ పేద ప్రజల ఆకలి తీరుస్తున్న తీరు పట్ల అభినందనలు తెలిపారు. ఆదిలక్ష్మి కుటుంబ సభ్యులను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకుంటూ తోటి వారికి సాయం గా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా దాతల కు మదర్స తరుపున విద్యార్థులు, నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసారు. బీజేపీ మహిళా నాయకురాలు కొండపాటూరు పోలేరమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలు గంటా నాగ జ్యోతి మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయం చేయుటకు సంకల్పించడం అభినందనీయం అని అన్నారు. ప్రతి ఒక్కరు మండవ ఆదిలక్ష్మి ను ఆదర్శంగా తీసుకుంటూ పేదవారికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమం లో డా షేక్ అబ్దుల్ ఖుద్దుస్, మండవ ఆదిలక్ష్మి, సౌమ్య, గంటా నాగజ్యోతి,గంటా శ్రీనివాసరావు,సీతారామయ్య, సౌమ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేత



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** సీఎం నారా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే పెన్షన్‌ను రూ. 4వేలు, వికలాంగులకు 6వేలు పెంచి 'చేతల ప్రభుత్వం' అంటే ఏమిటో చాటిచెప్పారని ఏపీపీఎస్ చైర్మన్ మన్నవ పేర్కొన్నారు. ప్రతి నెల 1వ తేదీన లబ్ధిదారుల గడప వద్దకే పింఛన్ అందించడం ద్వారా వారి ముఖాల్లో కనిపిస్తున్న ఆనందమే ఈ ప్రభుత్వ విజయానికి నిదర్శనమని మన్నవ మోహన కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే పరమావధిగా ప్రభుత్వం అడుగులు

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి మంత్రి
- రూ.5.57 కోట్లతో వ్యయంతో అభివృద్ధి కార్యక్రమానికి శుంకుస్థాపన, ప్రారంభోత్సవం
- వైసీపీ హయాంలో రహదారులన్నీ గుంతలుగా మారాయి
- కూటమి ప్రభుత్వం రహదారుల రూపురేఖలు మారుస్తోంది
- రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఎంతో కష్టపడుతున్నారు



**నందిగాం (జర్నలిస్ట్ ఫైల్) :** పేదల సేవలో' కార్యక్రమంలో భాగంగా నందిగాం మండలం లఖిదాసుపురం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులతో పాటు వారి కుటుంబ సభ్యులతో ముచ్చటించి, వారి సమస్యలను ఆత్మీయంగా తెలుసుకున్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల అమలుపై అధికారులను అప్రమత్తం చేస్తూ, అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. పేదల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదరికం లేని సమాజ నిర్మాణమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటూ, శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా హామీలకే పరిమితం కాకుండా, ప్రజల కష్టసమయంలో అండగా నిలబడటమే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. తన చేతుల మీదుగా పింఛను అందుకున్న "ప్రజలకు అందుతున్న పింఛన్లు ప్రభుత్వం పట్ల విశ్వాసానికి నిదర్శనం. ప్రభుత్వానికి ప్రజల మద్దతు లభిస్తే మరింత సేవ చేయగలుగుతాం. ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల సంక్షేమానికే కట్టుబడి ఉంటుంది. ఆర్థిక అసమానతలు లేని సమాజ నిర్మాణ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. గతంలో దెబ్బతిన్న ప్రజల జీవనోపాధి ఇప్పుడు పునరుద్ధరించబడుతూ ముందుకు సాగుతోంది" అని మంత్రి పేర్కొన్నారు.

**నందిగాం-టెక్కలి ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మంత్రి అచ్చెన్నాయుడు :** గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వ కట్టుబాటు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలే లక్ష్యం, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు శుక్రవారం తన నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ నందిగాం, టెక్కలి మండలాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు.

**ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు రక్షిత మంచినీటి పథకాలకు శ్రీకారం :** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో రక్షిత మంచినీటి పథకాల కింద పలు గ్రామాల్లో ట్యాంకుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ పథకం ద్వారా గ్రామాల్లో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి తెలిపారు. మంచినీటి పథకాలకు నిధుల కేటాయింపు రక్షిత మంచినీటి పథకం కింద లఖిదాసుపురం (నందిగాం)లో రూ. 14.50 లక్షలు, నర్సిపురం (నందిగాం)లో రూ. 55 లక్షలు, టెక్కలి మండలం కొండభీముపురంలో రూ. 23.50 లక్షలతో పనులకు శ్రీకారం చుట్టారు.

**రోడ్ల నిర్మాణంతో గ్రామాల అనుసంధానం బలోపేతం :** నందిగాం మండలంలో బీటీ రహదారి నుంచి కోమటూరు వరకు, నర్సిపురం గ్రామం నుంచి నందిగాం వరకు రూ. 40 లక్షలతో సిమెంట్ రహదారి మరియు రిటైనింగ్ వాల్ నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. అలాగే బీటీ రహదారి నుంచి స్మశానవాటిక వరకు, నర్సిపురం గ్రామం వరకు రూ. 10 లక్షలతో సీసీ రహదారి నిర్మాణాన్ని ప్రారంభించారు.

**లఖిదాసుపురంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభం :** లఖిదాసుపురం గ్రామంలో మద్దూ లచ్చయ్య కళ్లం నుంచి జెడ్పీహెచ్ స్కూల్ వరకు రూ. 5 లక్షలతో సీసీ రహదారి, గారమ్మ గుడి నుంచి బీసీ కాలనీ వరకు రూ. 12.20 లక్షలతో సీసీ రహదారి, పూర చెరువు నుంచి సచివాలయం వరకు రూ. 15 లక్షలతో మరో సీసీ రహదారి నిర్మాణాలను మంత్రి ప్రారంభించారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలలో రూ. 27 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణాన్ని ప్రారంభించారు. మొత్తం రూ. 60 లక్షల వ్యయంతో 8 అభివృద్ధి పనులు చేపట్టబడినట్లు తెలిపారు.

**రూ. 3 కోట్లతో ప్రధాన రహదారి ప్రారంభం :** లఖిదాసుపురం నుంచి చిన్న మర్రిపాడు మీదుగా దిమిలాడ, బూరగాం గ్రామాల వరకు రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మించిన రహదారిని మంత్రి ప్రారంభించారు. ఈ రహదారి వల్ల గ్రామాల మధ్య అనుసంధానం మెరుగై ప్రజలకు రవాణా సౌకర్యం మరింత సులభతరం కానుంది.

**ప్రజల భాగస్వామ్యమే అభివృద్ధికి బలమైన పునాది :** అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రభుత్వ సంకల్పాలను విజయవంతంగా అమలు చేయడంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలక పాత్ర పోషిస్తుందని గౌరవ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు పేర్కొన్నారు. ప్రజల సహకారం కొనసాగితేనే అభివృద్ధి పనులు వేగవంతమవడమే కాకుండా, గ్రామాల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. గ్రామీణాభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ప్రభుత్వం--ప్రజల సమన్వయం అవసరమని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి , PACS అధ్యక్షులు బగాది శేషగిరిరావు, పంచాయతీ రాజ్, రహదారులు శాఖ అధికారులు, తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ అమోఘం:



**నిడదవోలు (జర్నలిస్ట్ ఫైల్) :** పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి నియోజకవర్గానికి గర్వకారణంగా నిలిచారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు. నిడదవోలు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో చదివి అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను మంత్రి దుర్గేష్ శుక్రవారం ప్రత్యేకంగా కలిసి అభినందించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ, పదో తరగతిలో 592 మార్కులు సాధించి నియోజకవర్గ స్థాయిలో టాపర్‌గా నిలిచిన అమరాపురి జెస్సిక ప్రతిభను మంత్రి దుర్గేష్ ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా 583 మార్కులు సాధించిన సీసల బేబీ షాలిని, 573 మార్కులు తెచ్చుకున్న కణితి చంద్రిక ప్రియలను మంత్రి దుర్గేష్ శాలువాతో సత్కరించారు. అంతకుముందు జెడ్పీహెచ్ఎస్ శెట్టిపేటలో చదువుతున్న తాళ్ళపాలెంకు చెందిన భవన యమున అనే విద్యార్థిని ప్రభుత్వ పాఠశాలలో చదివి పదో తరగతిలో 547 మార్కులు సాధించిన సందర్భంగా మంత్రి దుర్గేష్ అభినందించారు. భవిష్యత్తులో ఐఐటీ చదువుతానని కోరిన ఆ బాలికకు ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.. "ప్రణాళికాబద్ధమైన కృషి, పట్టుదల ఉంటే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ఏ రంగంలోనైనా రాణించగలరని ఈ విద్యార్థినులు నిరూపించారు. పేదరికం చదువుకు అడ్డంకి కాదని చాటి చెప్పారు" అని పేర్కొన్నారు. విద్యార్థినుల వెనుక ఉన్న తల్లిదండ్రుల కృషిని, ఉపాధ్యాయుల బోధనా పటిమను ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. వీరంతా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి సమాజానికి సేవ చేయాలని ఆకాంక్షించారు.

రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా తమ వద్దకు వచ్చి, స్వయంగా సన్మానించి, వెన్నుతట్టి ప్రోత్సహించడం పట్ల విద్యార్థినులు మరియు వారి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి దుర్గేష్ మాటలు తమలో మరింత ఆత్మవిశ్వాసాన్ని నింపాయని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఎన్.సి.సి. క్యాడెట్లకు అగ్నిమాపక భద్రతపై అవగాహన సదస్సు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్ ):** వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నాలాజికల్ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న 10ఏ బాలికల బెటాలియన్ వార్షిక శిక్షణ శిబిరం నందు మంగళగిరి అగ్నిమాపక అధికారి వై.వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ఎన్.సి.సి క్యాడెట్లకు అగ్నిప్రమాదాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రాణాలు కాపాడుకునే పద్ధతులపై విద్యార్థులకు వివరించారు. అగ్నిమాపక పరికరాలను ఏవిధంగా వినియోగించాలో ప్రత్యక్షంగా ప్రదర్శించడంతో పాటు, గృహాలలో గ్యాస్ సిలిండర్ లీకై మంటలు వ్యాప్తిస్తే వాటిని ఏవిధంగా అదుపు చేయాలో నేర్పించారు. అగ్నిప్రమాద సమయంలో అందుబాటులో ఉన్న పరికరాలను వినియోగించి మంటలను అదుపు చేసే విధానంపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఏసీ వాడకం వల్ల జరిగే షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలను సరైన ఎంసీబి, నాణ్యమైన స్టెబిలైజర్ వినియోగం మరియు ఏసీకి విరామం ఇవ్వడం ద్వారా నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి మేజర్ అవినాష్ పట్వాల్, ఎన్.సి.సి ఆఫీసర్ ఎల్టి డా॥ ఎ. శ్రీవాణి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటింటి జనగణన ప్రారంభం



**గుంటూరు జిల్లా ప్రతినిధి :** దాదాపు 15 ఏళ్ల తర్వాత చేపట్టిన ఇంటింటి జనగణన రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం ప్రారంభమైంది. ఎన్యుమరేటర్లు ఇంటింటికీ వెళ్లి ఆయా ఇళ్లలోని కుటుంబ సభ్యులతోపాటు ఆస్తులు, ఇతర పరికరాల వివరాలు, సదుపాయాలు, సౌకర్యాలు నమోదు చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మొత్తం 33 ప్రశ్నలకు ప్రజలు అధికారులకు సమాచారం ఇవ్వాల్సి ఉంది. తొలుత ఏప్రిల్ 16 నుంచి 30 వరకు ఇళ్ల వివరాల నమోదుకు వ్యక్తిగతంగా ఎవరికి వారు యాప్ ద్వారా తమ వివరాలు నమోదుకు అవకాశం కల్పించినా తగిన స్పందన రాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా 1,48,30,576 గృహాలు ఉండగా స్వీయ నమోదుకు 9,86,643 గృహ యజమానుల నుంచి స్పందన వచ్చింది. కేవలం 6.65 శాతం మంది స్వీయనమోదుకు స్పందించినట్టు అధికారులు తెలిపారు. ముందుగా నిర్దేశించిన షెడ్యూలు ప్రకారం మే ఒకటి నుంచి 31 వరకు ఇంటింటికీ ఎన్యుమరేటర్లు వెళ్లి వివరాలు నమోదు చేస్తారు. 2011లో జనాభా గణన జరిగింది. 2021లో తిరిగి జనగణన జరగాల్సి ఉండగా కరోనా తదితర కారణాలతో కేంద్రప్రభుత్వం వాయిదా వేస్తూ వచ్చింది. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఈ ప్రక్రియ ఇప్పుడు మళ్లీ చేపట్టారు. జనాభా గణన జిల్లా అధికారితోపాటు రెవెన్యూ, పంచాయతీరాజ్, మున్సిపల్, విద్య, ప్రణాళిక శాఖ అధికారులు ఆయా శాఖల సిబ్బందిని ఇంటింటికీ పంపి వివరాల నమోదుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. తొలి విడత ఇళ్ల జాబితాలు, నివాసం మౌలిక స్వరూపం, ఇళ్లల్లో ఉన్న మౌలిక వసతులు, వివిధ రకాల విలువైన వస్తువుల వివరాలు నమోదు చేస్తారు. కుటుంబాలు, సమూహాల ప్రాతిపదికన మౌలిక వసతుల వివరాలు నమోదు చేస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు.

# 50 వారాలు...1265 సమస్యలు...921 పరిష్కారాలు

- ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న సానా సతీష్ బాబు ప్రజాదర్బార్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్ ):** సమస్యల పరిష్కారానికి నమ్మకమైన వేదికగా నిలిచిన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆధ్వర్యంలోని ప్రజా దర్బార్ కార్యక్రమం ఈరోజుతో 50వ వారాన్ని విజయవంతంగా పూర్తి చేసుకుంది.

గత 50 వారాలుగా నిరంతరంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం ప్రజలకు నేరుగా చేరువై, సమస్యల పరిష్కారంలో ఒక విశ్వసనీయ వ్యవస్థగా నిలిచింది. ఈ కాలంలో సుమారు 1,265 ఫిర్యాదులు స్వీకరించగా, 921కి పైగా సమస్యలను పరిష్కారం దిశగా తీసుకెళ్లడం ఈ కార్యక్రమం ప్రభావాన్ని స్పష్టంగా చూపిస్తోంది. సీఎం రిలీఫ్ ఫండ్ సహాయం నుంచి ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, ఉపాధి అవకాశాలు, పెన్షన్లు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు వరకు ప్రజల జీవనానికి సంబంధించిన కీలక సమస్యలు ప్రజా దర్బార్ ద్వారా పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్నాయి. ప్రతి అర్జీపై స్పందన, ఫాలోఅప్, పరిష్కారం ఇదే ఈ కార్యక్రమం ప్రత్యేకత.

అయితే, సివిల్ వివాదాలు, వ్యక్తిగత ఆర్థిక వ్యవహారాలు, కోర్టు పరిధిలో ఉన్న లిటిగేషన్ అంశాలను ఈ ప్రజా దర్బార్ పరిధిలోకి తీసుకోవడం లేదు. అదే సమయంలో ఉపాధి అవకాశాల కోసం వచ్చిన వినతులపై సాధ్యమైనంత వరకు మార్గదర్శకత్వం అందిస్తూ, యువతకు స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాల ద్వారా నైపుణ్యాభివృద్ధి కల్పించడం కూడా ఈ కార్యక్రమం భాగంగా కొనసాగుతోంది.

సానా సతీష్ బాబు స్వయంగా ఈ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రతి సమస్యపై సంబంధిత అధికారులతో నేరుగా మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నారు. కార్యాలయం ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, తాను మరియు తన బృందం ప్రజలకు 24 గంటలూ చేరువగా ఉండాలని ఆయన స్పష్టంగా సూచించారు.

**50వ వారం ప్రత్యేకత:** మెప్మా రిసోర్స్ పర్సన్లు జీతాల పెంపు కోసం వినతి పత్రం సమర్పించగా, జగన్నాథపురం ప్రాంతానికి చెందిన ఓ మహిళకు కృత్రిమ కాలు అవసరమని తెలియగానే దివ్యాంగ సంక్షేమ అధికారి గారి మరియు ఉమా మనోవికాస కేంద్రం వారితో మాట్లాడి తక్షణ సహాయం అందించడం జరిగింది --- ఇది ప్రజా దర్బార్ మానవీయతకు నిదర్శనం.

ఈ సందర్భంగా కార్యాలయ బృందం ప్రజా దర్బార్ ద్వారా సాధించిన ముఖ్య విజయాలను గుర్తుచేసింది. తుని నియోజకవర్గంలోని బొద్దవరం గ్రామంలో రైతుల 45 ఏళ్ల కల అయిన వంతెన నిర్మాణం, సానా సతీష్ బాబు ఫౌండేషన్ ద్వారా రూ. 7 లక్షలతో నిర్మాణం, కాకినాడలో ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ఏర్పాటు, పాఠశాలలకు క్రీడా సామగ్రి అందించడం వంటి చర్యలు ప్రజా దర్బార్ ప్రభావాన్ని ప్రతిబింబిస్తున్నాయి.

ప్రస్తుతం 85% సమస్యల పరిష్కార లక్ష్యంతో ఈ కార్యక్రమం ముందుకు సాగుతుండగా, ప్రతి వారం ప్రజల నుంచి పెరుగుతున్న స్పందన ఈ కార్యక్రమం విజయాన్ని మరింత బలపరుస్తోంది.

"ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఎక్కడ ఉన్నా – మీ సమస్యతో మా ప్రజా దర్బార్‌కు రండి... పరిష్కారం కోసం మేమున్నాం" అని సానా సతీష్ బాబు పిలుపునిచ్చారు.

"ప్రతి సమస్యకు పరిష్కారం దొరికే వరకు ప్రజా దర్బార్ కొనసాగుతుంది" అనే నమ్మకంతో ఈ కార్యక్రమం ప్రజలకు అండగా నిలుస్తోంది. ఈ కార్యక్రమం లో, మాజీ డిప్యూటీ మేయర్ అరిగేల శ్రీనివాస్ (బున్ని )కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి,నులుకుర్తి వెంకటేశ్వరరావు,ఆనంద్ న్యూటన్, గౌరీ శంకర్, గింజాల శ్రీనివాస్,బాబ్జి, దుర్గాప్రసాద్ అల్లుముల్లు విజయకుమార్,దసరదుడు, కొండబాబు, స్వామి, సతీష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకం



- కార్మికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి
- మేడే వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** అమరావతి నిర్మాణంలో కార్మికుల పాత్ర కీలకమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు కార్మిక దినోత్సవం సందర్భంగా శుక్రవారం గుంటూరు నియోజకవర్గ వ్యాప్తంగా మేడేడే వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాత గుంటూరులో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. పలు చోట్ల మజ్జిగ పంపిణీ కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ దేశ ప్రగతిలో కార్మిక శక్తి చోదకంగా మారుతుందని చెప్పారు. ప్రతి చోటా కార్మికులే యంత్రాలై కదిలి అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికుల కోసం వివాహ కానుక రూ. 20 వేలు,, ప్రసూతి సహాయం రూ. 20 వేలు సహజ మరణం రూ. 60 వేలు, అంత్యక్రియల ఖర్చులు రూ. 20 వేల చొప్పున ప్రభుత్వ అందిస్తోందని తెలిపారు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, ఇంటిగ్రేటెడ్ లేబర్ ఎమినిటీస్ కాంప్లెక్స్‌ల నిర్మాణం, ప్రివెంట్ హెల్త్ స్కీమ్ ప్రోగ్రాం వంటి పథకాల ద్వారా కార్మికులకు అండగా నిలుస్తున్నట్లు స్పష్టం చేశారు. మహిళా కార్మికులకు భద్రతతో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు.

# దోచుకోవడమే మీ నాలెడ్జ్.. ప్రజా సేవే నా నాలెడ్జ్

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ సవిత
- టీటీడీ లెటర్లు అమ్ముకోవడం...
- గన్ చూపి దోచుకోవడం... అప్పులు ఎగ్గొట్టడం... ఇదీ మీ నాలెడ్జ్
- సంస్కారంతో రాజకీయాలు చేస్తున్నాం
- సంయమనంతో ఉన్నామని నోరు జారితే ఖబడ్దార్ : మంత్ర సవిత హెచ్చరిక
- రొద్దంలో రూ.4 కోట్లతో నిర్మించిన బీటీ రోడ్లు ప్రారంభం



**శ్రీసత్యసాయి(జర్నలిస్ట్ ఫైల్) :** నాకు టీటీడీ లెటర్లు అమ్ముకునే నాలెడ్జ్ లేదు... సొంత కార్యకర్తలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, వాళ్లిళ్లలో జింక మాంసం పెట్టి వేధించిన నాలెడ్జ్ నాకు లేదు... కళ్యాణదుర్గం నుంచి బెంగుళూరుకు లారీల్లో ఇసుక తీసుకెళ్లి అమ్ముకునే నాకు నాలెడ్జ్ లేదు... వర్కులు అమ్ముకునే నాలెడ్జ్ లేదు... గన్ చూపించి దోచుకోవడమనే నాలెడ్జ్ అస్సలా లేదు... చెరువులు కబ్జా చేయడం, అక్రమ లే అవుట్లు వేసి అమ్ముకోవడం నాకు తెలీదు... పెనుకొండ ప్రజలకు సేవ చేయడం నాకు తెలిసిన నాలెడ్జ్... పేదలకు విద్య, వైద్యమందించడం మాత్రమే నాకు తెలిసిన నాలెడ్జ్ ... మా దగ్గర చెప్పులు ఉన్నాయి... కానీ మా నాయకుడు మాకు సంస్కారం నేర్పారు... బెంగుళూరు నుంచి కళ్యాణదుర్గం.. అక్కడి నుంచి పెనుకొండ...ఇక్కడి నుంచి మళ్లీ బెంగుళూరుకు షటిల్ సర్వీసులు చేసే వలస పక్షులను నమ్ముకోవద్దని వైసీపీ కార్యకర్తలకు నా సూచన... నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడకుంటే ఖబడ్దార్ అని వైసీపీ నాయకురాలు ఉషశ్రీ చరణ్ నుద్దేశించి రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రొద్దం మండలంలో రూ. 4 కోట్లకుపైగా వెచ్చించి నిర్మించిన బీటీ రోడ్లను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. తనకు రాజకీయాలకంటే ముందే ఎస్ఆర్ఆర్ ట్రస్ట్ పేరుతో పేదలకు విద్య, వైద్యమందించానన్నారు. తాగునీటి పంపిణీ చేశానన్నారు. కరోనా సమయంలో నియోజక వర్గంలో విస్తృతంగా తనకు తోచిన మేర సహాయమందించానని మంత్రి సవిత తెలిపారు.

**ప్రజా సేవే నాకు తెలిసిన నాలెడ్జ్ :** ఎస్ఆర్ఆర్ ట్రస్టీగా, మంత్రిగా ప్రజలకు సేవ చేయడమే తనకు తెలిసిన ఏకైక నాలెడ్జ్ అని మంత్రి సవిత స్పష్టం చేశారు. టీటీడీ లెటర్లు అమ్ముకునే నాలెడ్జ్ తనకు అవసరంలేదన్నారు. మంత్రిగా తానిచ్చే టీటీడీ లెటర్లను కేవలం పెనుకొండ ప్రజలకు మాత్రమే ఇస్తున్నానని తెలిపారు. సొంత కార్యకర్తలపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం తనకు తెలియని నాలెడ్జ్ అని అన్నారు. వాళ్లిళ్లలో జింక మాంసం పెట్టి వేధించిన నాలెడ్జ్ కూడా తనకు అవసరం లేదన్నారు. కళ్యాణదుర్గం నుంచి బెంగుళూరుకు లారీల్లో ఇసుక తీసుకెళ్లి అమ్ముకునే నాలెడ్జ్ కూడా లేదన్నారు. వర్కులు అమ్ముకోవడంతో పాటు గన్ చూపించి దోచుకోవడమనే నాలెడ్జ్ తనకు అస్సలా లేదన్నారు. చెరువులు కబ్జా చేయడం, అక్రమ లే అవుట్లు వేసి అమ్ముకోవడం తనకు తెలీదన్నారు. పెనుకొండ ప్రజలకు సేవ చేయడమే తనకు తెలిసిన నాలెడ్జ్ అని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**వలస పక్షులను నమ్మొద్దు :** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి.. వాళ్లకున్న నాలెడ్జ్ తో రాష్ట్రాన్ని దిగజార్చారని జగన్ పైనా, వైసీపీ నాయకులపైనా మంత్రి సవిత మండిపడ్డారు. నిజంగా వాళ్లకు నాలెడ్జే ఉంటే కళ్యాణదుర్గం తంతే పెనుకొండలో ఎందుకు పడ్డారని ఉషశ్రీ చరణ్ నుద్దేశించి ఎద్దేశా చేశారు. బెంగుళూరు వ-యా కళ్యాణదుర్గం వయా పెనుకొండ వయా బెంగుళూరుకు షటిల్ సర్వీసులు చేసే వలస పక్షులను నమ్ముకోవొద్దని వైసీపీ నాయకులను మంత్రి సవిత సూచించారు. నియోజక వర్గ అభివృద్ధికి రేయింబవళ్లు కృషి చేస్తున్నానని, తనకు సహకరించాలని వైసీపీ నాయకులకు పిలుపునిచ్చారు.

**నోరు జారితే ఖబడ్దార్ :** చెప్పులు అందరికీ ఉంటాయని, తాము వేయించగలమని, కాని, తమ నాయకుడు క్రమశిక్షణతో మెలగాలని దిశా నిర్దేశం చేశారని మంత్రి సవిత తెలిపారు. అందుకే, వాళ్లెంత రెచ్చగొడుతున్నా సంయమనంతో, సంస్కారంతో వ్యవహరిస్తున్నామన్నారు. నోరు ఉంది కదా అని ఇష్టారాజ్యంగా మాట్లాడితే సహించేది లేదంటూ ఖబడ్దార్ అని మంత్రి సవిత హెచ్చరించారు.

**ప్రతి గ్రామానికీ రహదారి సౌకర్యం :** అంతకుముందు రొద్దం మండలంలో రాచూరు నుంచి జక్కలచెరువు వరకు రూ. 85 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి సవిత ప్రారంభించారు. రూ. 1.35 కోట్లతో రొద్దం – బుచ్చెర్ల రోడ్ నుంచి నారా నాగేపల్లి బీటీ రోడ్డును, రూ. 85 లక్షలతో నిర్మించిన బుచ్చెర్ల రోడ్ నుంచి నారా నాగేపల్లి బీసీ రోడ్డను, రూ. 99 లక్షలతో నారా నాగే పల్లి నుంచి బుగుడూరు (రాష్ట్ర సరిహద్దు) వరకు నిర్మించిన బీటీ రోడ్డును మంత్రి సవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మాటలు చెప్పడం, విమర్శలు చేయడం తప్ప ప్రజలకు ఉపయోగపడే ఒక్క పని కూడా చేయని గత నాయకులు రొద్దం మండలాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారంటూ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రోడ్ల సమస్యను కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే పరిష్కరించామన్నారు. ప్రజలను మభ్యపెట్టి రాజకీయాలు చేసే వారికి అభివృద్ధే తమ సమాధానమన్నారు. నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి సౌకర్యాలు కల్పించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి సవిత స్పష్టంచేశారు. బీటీ రోడ్ల ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి సవితకు ఆయా గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# తిరుమలలో భట్టి విక్రమార్క దర్శనం



-కుటుంబ సమేతంగా స్వామి దర్శనం
-ప్రజల సుఖశాంతుల కోసం ప్రార్ధనలు
-నవ దంపతులకు శుభాకాంక్షలు

**తిరుమల, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) :** తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కుటుంబ సమేతంగా తిరుమలలో శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు తీసుకుని రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ప్రతి ఇంటా ఆనందం నెలకొని, ప్రజల జీవితాలు సంతోషంగా సాగాలని కోరుకున్నట్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. తిరుమలలో స్వామి దర్శనం పొందడం ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. ఈ సందర్భంగా తిరుమలలో వివాహం చేసుకున్న బెల్లంకొండ సాయి శ్రీనివాస్, కావ్య రెడ్డి దంపతులను ఆశీర్వదించారు. వారి వైవాహిక జీవితం ఆనందంగా, అన్యోన్యంగా సాగాలని ఆకాంక్షించారు.నూతన దంపతులు ఆరోగ్యంగా, ఆయురా రోగ్యాలతో సుఖంగా జీవించాలని భట్టి విక్రమార్క మనస్ఫూర్తిగా శు భాకాంక్షలు తెలిపారు. కుటుంబ బంధాలు బలపడుతూ సంతోషంగా ముందుకు సాగాలని అన్నారు. తిరుమలలో భక్తులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొనడం ప్రత్యేక అనుభూతినిచ్చిందని ఆయన తెలిపారు. ఈ సందర్శనతో ఆధ్యాత్మిక ప్రశాంతత లభించిందని పేర్కొన్నారు. మొత్తానికి భట్టి విక్రమార్క తిరుమల దర్శనం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ఆయనప్రార్థనలుప్రజల సంక్షేమానికి సంకేతంగా భావిస్తున్నారు.

# ఎల్లాపూర్ రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు. ఏవో శ్రీకాంత్



**పెగడపల్లి, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం ఎల్లాపూర్ రైతు వేదికలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం రోజున రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పొలాస పరిశోధన స్థానం శాస్త్రవేత్త డాక్టర్ స్వాతి, డాక్టర్ దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్లో డిమాండ్ లో ఉన్న వరి రకాల సాగుపై,తక్కువ యూరియా వాడకం,పంటల మార్పిడి, ప్రకృతి వ్యవసాయం, నిర్దేశించిన పురుగు, తెగుళ్లు, కలుపు మందుల వాడకంలో సమగ్ర యాజమాన్య పద్ధతుల గురించి, పచ్చి రొట్టె, పంట సాగు, నేల ఆరోగ్యం,వరి పంట కోసిన తర్వాత పంట అవశేషాలు కాల్చకుండా నేలలో కలియదున్నటువంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ ద్వారా అందించే వివిధ రకాల సబ్సిడీ అంశాలు, ఆయిల్ ఫామ్ పంట యొక్క ఆవశ్యకత పంటకు ప్రభుత్వం అందించే సబ్సిడీ గురించి రైతులకు వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శ్రీకాంత్,వ్యవసాయ విస్తరణ అధికారి అక్షయ్ కుమార్, ఎల్లాపూర్, రాంబద్రుని పల్లి,రాజారాంపల్లి, కీచులాటపల్లి గ్రామాల సర్పంచులు రాజేశం, కుమార్, రమేష్ నాయక్, ఆనంద్, పొన్నగుట్ట మల్లికార్జున స్వామి సొసైటీ చైర్మన్ నెల్లి మల్లేశం, రాజేశం, క్లస్టర్ గ్రామాల రైతులు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డ పెళ్లికి ఆర్థిక సహాయం



**రామ్ మందిర్ ఏరియా, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) :** గోదావరిఖని 5 ఇంక్లైన్ ప్రాంతానికి చెందిన ఓ ఆటో డ్రైవర్ కుటుంబానికి సామాజిక సంస్థలు అండగా నిలిచాయి. కుటుంబాన్ని ఆటో నడుపుతూ పోషిస్తున్న డ్రైవర్ కుమార్తె వివాహం గురువారం జరగనున్న నేపథ్యంలో, బుధవారం రాత్రి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ (మెడికల్ అసోసియేషన్) సహకారంతో పెళ్లికూతురు కుటుంబానికి కూలర్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు లయన్ డాక్టర్ కె. రాజేందర్ పాల్గొని మాట్లాడారు. సామాజిక బాధ్యతలో భాగంగా అవసరంలో ఉన్న వారికి సహాయం చేయడం తమ కర్తవ్యమని తెలిపారు. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ సహాయం కోరగానే తమ సభ్యుల సహకారంతో వెంటనే స్పందించి కూలర్ అందజేశామని చెప్పారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు.అనంతరం వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ మాట్లాడుతూ, ఆడబిడ్డ పెళ్లికి సహాయం కోరగానే స్పందించి ఆర్థిక సహాయం అందించిన గోదావరిఖని మెడికల్ అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ సంస్థ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మెడికల్ అసోసియేషన్ సభ్యులు పి. సతీష్, పి. శ్రీనివాస్, ఎన్. కరుణాకర్ రెడ్డి, డి. విష్ణుమూర్తి, బి. రాజేందర్, ఇ. సురేందర్, కె. వెంకన్న, జె. చారి, ఎ. రాజశేఖర్, బి. జితేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యలు సకాలంలో పరిష్కరించాలి



-సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్

**తాండూర్, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) :** బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ గురువారం తాండూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా కార్యాలయానికి వచ్చిన ఆయన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. వివిధ రెవెన్యూ ఫైళ్లు, భూ రికార్డులు, ధరణి దరఖాస్తుల పరిష్కారం తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలు సకాలంలో పరిష్కరించాలని, రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఇందులో తహసీల్దార్ జ్యోత్స్న, కంప్యూటర్ ఆపరేటర్ మహేష్ ఉన్నారు.

# కాల్వొడ్డు తీగలవంతెన నిర్మాణ పనులు వేగవంతంగా విస్తరించాలి...





-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్
-మున్నేరు రిటైనింగ్ వాల్ ఇరువైపులా నిర్మాణం సకాలంలో నాణ్యతతో పనులు జరగాలి
-మున్నేరు భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
-మున్నేరు కేబుల్ బ్రిడ్జ్, రిటైనింగ్ వాల్ నిర్మాణం పనులను ఆకస్మికంగా తనిఖీ చేసి, భూ నిర్వాసితులకు కేటాయించే వెంచర్ అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) :** ఖమ్మం మున్నేరు నది పై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.గురువారం ఖమ్మం కేంద్రంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూ నిర్వసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్నేరు నది పై ఉన్న రాజీవ్ గృహకల్ప, రంగనాయక గుట్ట, ప్రకాష్ నగర్ చెక్ డ్యాం లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ నిపుణుల కమిటీ చేసిన డిజైన్‌ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు.నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పనులు జరగాలని అన్నారు. బైపాస్ నుంచి తీగల వంతెన వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని, చిన్న, చిన్న గ్యాప్ లు కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, .మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు ప్రధాన రహదారి, అంతర్గత రోడ్డు, నగరంకు సులభతరం చేసే విధమంగా ఓవర్ నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ప్రత్యేక వెంచర్‌తో భూ విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఖమ్మం నగరంలో మున్నేరు పై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడువులోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే నిర్మాణపనులు వేగంగా విస్తరించాలని అన్నారు. తీగలవంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్‌డబీ ఎస్‌ఇ యాకుబ్, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, మిషన్ భగీరధ అధికారులు వాణి, పుష్పలత, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు జయచందర్, వినయేందర్ రెడ్డి, టి.ఎన్.ఓ.ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా శుద్ధికి BLAలే కీలకం - SIR పై పెద్దపల్లిలో బి.ఆర్.ఎస్ పార్టీ బి.ఎల్.ఏ లకు అవగాహన సదస్సు





**పెద్దపల్లి, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) :** కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టబోయే SIR (Special Intensive Revision) కార్యక్రమంపై పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బూత్ లెవల్ ఏజెంట్స్ (BLAలు)కు ప్రత్యేక శిక్షణ శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్ల జాబితా ఖచ్చితత్వాన్ని పెంపొందించడంలో SIR ప్రక్రియ అత్యంత కీలకమైందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూడటం, డూప్లికేట్ లేదా అనర్హుల పేర్లను తొలగించడం, చిరునామా మార్పులు మరియు ఇతర వివరాలను సక్రమంగా నవీకరించడం వంటి బాధ్యతలను BLAలు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.శిక్షణ శిబిరంలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు కోసం Form-6, పేర్ల తొలగింపుకు Form-7, వివరాల సవరణలకు Form-8 వినియోగ విధానం, ఓటరు జాబితాలో మార్పులు-చేర్పుల ప్రక్రియ, క్లెయిమ్స్ మరియు అభ్యంతరాల దాఖలు విధానం, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌ల వినియోగంపై సమగ్ర అవగాహన కల్పించారు.అలాగే ప్రతి బూత్ పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించడం, యువ ఓటర్ల నమోదు పై ప్రత్యేక దృష్టి సారించడం, వలస వెళ్లిన వారి వివరాలను నవీకరించడం వంటి అంశాల్లో చురుకుగా పనిచేయాలని దీూాలకు సూచించారు.రాబోయే SIR ప్రక్రియను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన మార్గదర్శకాలు ఈ శిక్షణ శిబిరం ద్వారా అందించబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు,మాజీ మండల అధ్యక్షుడు,పార్టీ ముఖ్య మండల నాయకులు, పట్టణ నాయకులు,సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు,కార్యకర్తలుమరియు పెద్దసంఖ్యలో బి.ఎల్.ఏలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఎస్ఐ ఘనంగా పదవి విరమణ



-ట్రాఫిక్ సిఐ బెల్లం సత్యనారాయణ

**ఖమ్మం, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) :** ఖమ్మం:-పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం క్రమశిక్షణతో బాధ్యతాయుతం గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న అధికారి ట్రాఫిక్ ఎస్ఐ వెంకటేశ్వరరావు కు సిఐ సమక్షంలో ఆత్మీయ వీడ్కోలు పలికేందుకు విచ్చేసిన సహచర ఉద్యోగుల పోలీసు అధికారులకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు గతంలో అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసి పై అధికారులు మన్ననలు పొందుతూ ఈరోజు వరకు వృత్తి లో ఎటువంటి రాగద్వేషాలు లేకుండా చతనైనంత మేరకు ప్రజాసే తన కర్తవ్యం గా ఉద్యోగాన్ని ఆస్వాదించిన వెంకటేశ్వర్లు ఇకపై భవిష్యత్తులో మిగిలిన శేష జీవితాన్నిఈ వర్గంలోని పదవీ విరమణ శుభాకాంక్షలలో ఒకటి ఖచ్చితంగా ఎవరి ముఖం లోనైనా చిరునవ్వును తెస్తుంది, మీకు దక్కిన ఈ అర్హమైన పదవీ విరమణకు శు భాకాంక్షలు. జీవితకాలపు అద్భుత సాహసం ప్రారంభం కానీయండి! మీరు మన స్వేచ్ఛను కాపాడటానికి ప్రతిరోజూ చాలా కష్టపడ్డారు, కానీ ఇప్పుడు మీ స్వేచ్ఛను ఆస్వాదించే సమయం వచ్చింది. జీవితంలోని ఈ ఉత్తేజకరమైన కొత్త దశకు శ భాకాంక్షలు.ఇన్నేళ్లుగా మీరు చేసిన సేవలకు ధన్యవాదాలు. మీరు మీ సమాజానికి నిజంగా ఎంతో మేలు చేశారు. మీరు చక్కగా సేవ చేశారు! మీరు కష్టపడి సంపాదించుకున్న పదవీ విరమణ సంవత్సరాలను ఆస్వాదించండి.ఇన్నేళ్లుగా మీరు చేసిన సేవలకు, ఈ పట్టణానశీలో నివసించడానికి సురక్షితమైన ప్రదేశంగా తీర్చి దిద్దినందుకు మీకు ధన్యవాదాలు. మీకు మా శుభాకాంక్షలు మీతో కలిసి పనిచేయడం ఒక అద్భుతమైన అనుభవం, అంతకంటే మంచి స్నేహితుడు. మీ అంకిత భావానికి, మద్దతుకు ధన్యవాదాలు.నీకు లభించిన ఈ ొత్త స్వేచ్ఛను ఆస్వాదించు. నువ్వు దానిలోని ప్రతి క్షణాన్ని ఆస్వాదిస్తున్నావు. నువ్వు మా మధ్య ఉద్యోగంలో లేకపోవడం మాకు నిజంగా లోటుగా ఉంటుంది. మనం కలిసి షిఫ్ట్ లో ఉన్నప్పుడు నాకు ఎప్పుడూ సురక్షితంగా ఉన్నట్లు అనిపించేది. ప్రమాదం ఎదురైనా సరే, ఎల్లప్పుడూ నాకు అండగా ఉన్నందుకు ధన్యవాదాలు.మీరు ఎల్లప్పుడూ ఉత్సాహాన్ని నిలబెట్టడం లో అద్భుతమైన పద్ధతిని కలిగి ఉండేవారు. మీ పదవీ విరమణ ను ఆస్వాదించండి. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ ట్రాఫిక్ తీఅ అప్పలనాయుడు Si లు రవికుమార్ రాము అమీర్ అలీ సాగర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్‌తో చెలగాటంతగదు:బీజేపీ నేత శ్రావణి



**జగిత్యాల, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) :** జగిత్యాల జిల్లాకు మంజూరైన కేంద్రియ విద్యాలయానికి తక్షణమే స్థలం కేటాయించాలని బీజేపీ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ బోగ శ్రావణి ప్రవీణ్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, స్థలం కేటాయింపులో జరుగుతున్న ఆలస్యం విద్యార్థుల భవిష్యత్‌కు భంగం కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా మంత్రి జోక్యం చేసుకుని మే 15లోపు స్థలం కేటాయింపు పూర్తి చేయాలని కోరుతూ, లేనిపక్షంలో మే 15న జగిత్యాల ఆర్డీవో కార్యాలయం ఎదుట నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ నిరాహార దీక్ష చేపడతారని హెచ్చరించారు. కేంద్రియ విద్యాలయం ఏర్పాటుతో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో పాటు ప్రాంత అభివృద్ధికి దోహదం చేస్తుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాచకొండ యాదగిరి బాబు, పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల శ్రీనివాస్, కౌన్సిలర్ మిమ్మల నాగరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆముదరాజు, జిల్లా ఉపాధ్యక్షుడు మ్యాదరి అశోక్, జిల్లా కార్యదర్శులు పాత రమేష్, పూదరి శ్రీనివాస్, సిరిపురం శ్రీనివాస్, గట్టిపల్లి జ్ఞానేశ్వర్, పవన్ సింగ్, రవితేజ, గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

# ధరిత్రి పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత: సింగరేణి ఆర్‌జి-1 జి.ఎం. లలిత్ కుమార్



**రామ్ మందిర్ ఏరియా, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) :** భూమిని కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సింగరేణి ఆర్‌జి-1 ఏరియా జనరల్ మేనేజర్ శ్రీ డి. లలిత్ కుమార్ అన్నారు. ధరిత్రి దినోత్సవం మరియు 'ఎర్త్ మంత్' సందర్భంగా భూమి సంరక్షణపై అవగాహన పెంపొందించేందుకు రూపొందించిన "భూమి పరిరక్షణ ప్రతిజ్ఞ" పత్రాన్ని ఆయన తన కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్లోబల్ వార్మింగ్ మరియు పెరుగుతున్న కాలుష్యం కారణంగా మానవ జీవన విధానంలో అనేక ప్రతికూల మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో అధిక రసాయనాల వినియోగం వల్ల భూసారం దెబ్బతింటోందని, ఇది భవిష్యత్తులో ఆహార భద్రతపై ప్రభావం చూపే అవకాశముందని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణపై బాధ్యతతో వ్యవహరించి, భూమిని కాలుష్య రహితంగా ఉంచేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.జి.ఎం. ఆదేశాల మేరకు ఆర్‌జి-1 ఏరియా ఎన్విరాన్మెంట్ విభాగం ఆధ్వర్యంలో వొకేషనల్ ట్రైనింగ్ సెంటర్ (వీటీసీ) లో భూమి పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సింగరేణి ఉద్యోగి, 'గ్రీన్ వారియర్' ఎన్‌జీఓ ప్రతినిధి జె.వి.ఎస్. చంద్రశేఖర్ పాల్గొని పర్యావరణ పరిరక్షణ అవసరాన్ని వివరించారు.ఈకార్యక్రమంలో వీటీసీ మేనేజర్ మాధవరెడ్డి, ఎన్విరాన్మెంట్ అధికారులు వేణు, వేణుగోపాల్, ఇన్స్ట్రక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రుణాలకు ఇంటర్వ్యూలు





**బెల్లంపల్లి, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) :** ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు సంబంధించి బెల్లంపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. రుణాల కోసం దరఖాస్తు చేసిన అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను బ్యాంకు మేనేజర్ల సమక్షంలో చేపట్టారు. మున్సిపాలిటీకి 30 రుణాల లక్ష్యం కేటాయించగా, ఆన్‌లైన్‌లో 156 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 65 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు.అర్హులైన అభ్యర్థులకు పారదర్శకంగా రుణాల మంజూరు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ చైర్‌పర్సన్ దావా స్వాతి రమేష్, వైస్ చైర్మన్‌తో పాటు యూనియన్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్, ఎస్బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.ఎస్సీ కార్పొరేషన్ జూనియర్ అసిస్టెంట్ డి.వెంకట కృష్ణ, మున్సిపల్ సిబ్బంది హాజరయ్యారు.

## కాల్వొడ్డు తీగలవంతెన నిర్మాణ పనులు వేగవంతంగా విస్తరించాలి

: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

- మున్నేరు రిటైనింగ్ వాల్ ఇరువైపులా నిర్మాణం సకాలంలో నాణ్యతతో పనులు జరగాలి – మున్నేరు భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



ఖమ్మం, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం మున్నేరు నది పై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.గురువారం ఖమ్మం కేంద్రంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూ నిర్వసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మున్నేరు నది పై ఉన్న రాజీవ్ గృహకల్ప, రంగనాయక గుట్ట, ప్రకాష్ నగర్ చెక్క్ డ్యాం లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధిత అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ నిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పనులు జరగాలని అన్నారు. బైపాస్ నుంచి తీగల వంతెన వరకు మున్నేరు రిటైనింగ్ వాల్ ఎడమ, కుడి వైపుల పనులు పూర్తవ్వాలని, చిన్న, చిన్న గ్యాప్ లు కూడా ఉండకూడదని స్పష్టం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, .మున్నేరు నదీ రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు ప్రధాన రహదారి, అంతర్గత రోడ్డు, నగరంకు సులుభతరం చేసే విధంగా ఓవర్ నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ప్రత్యేక వెంచర్ తో భూ విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఖమ్మం నగరంలో మున్నేరు పై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడుపులోపు ప్రజలకు



అందుబాటులోకి తీసుకువచ్చే నిర్మాణపనులు వేగంగా విస్తరించాలని అన్నారు. తీగలవంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఆర్ అండ్ బీ ఎస్ఇ యాకుబ్, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, మిషన్ భగీరద అధికారులు వాణి, పుష్పలత, ఆర్డీఓ శ్రీనివాస్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు జయచందర్, వినయేందర్ రెడ్డి, టి.ఎన్.ఓ.ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి సొంతింటి కళను నిజం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత



మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : సంగారెడ్డి ప్రతినిధి : సదాశివపేట పట్టణంలోని ఈశ్వర్ మందిర్ సమీపంలో మంగలి సురేఖ గోపాల్ దంపతులు నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిథితులుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ మరియు 12 వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పేదవారి సొంతింటి కలను నిజం చేయడమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని 12వ వార్డు కౌన్సిలర్ పులిమామిడి మమత పేర్కొన్నారు. పట్టణంలోని 12వ వార్డులో నిర్మించిన ఇందిరమ్మ ఇల్లును పులిమామిడి మమత మరియు సత్యనారాయణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల



కుటుంబాన్ని అభినందించిన మమత, గృహాన్ని పరిశీలించి అందుబాటులో ఉన్న సదుపాయాలపై ఆరా తీశారు. మన సి.ఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదలకు స్థిర నివాసం కల్పించడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు అందేలా కృషి కొనసాగుతుందని, ఇంకా ఎవరైనా ఖాళీ స్థలం ఉండి ఇల్లు కట్టుకునే వారు ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తు పెట్టు కోవలసిందిగా వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ పథకం నిరుపేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, వార్డు ప్రజలు మారుతి, తాలెల్మ రాము, బిళ్ళకంటి శ్రీనివాస్, శ్రవణ్, పిల్లోడి చందు, శివ, అఖిల్, సోమ శంకర్, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా కౌన్సిలర్ సేవలను ప్రజలు అభినందించారు.

## జిల్లాలో 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి

: జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

- వేగంగా ఇళ్ల నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, పూర్తయిన ఇండ్లను గృహ ప్రవేశాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ మిటింగ్ హాల్ నందు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి హౌజింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ మాట్లాడుతూ ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి, లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు.జిల్లాలో 9199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2018 ఫీనిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. జిల్లాలో మొదటి విడతగా 16497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు కలెక్టర్ అన్నారు. 2520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం తీసుకుందని, 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ,అన్ని మండల, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు స్లాబ్ దశలో ఉన్న ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని హౌజింగ్ ఇంజనీర్లు, హౌసింగ్ ఏఈ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరూర్ వారి పెళ్లి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులి మామిడి రాజు



మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : సంగారెడ్డి ప్రతినిధి:సదాశివపేట పట్టణంలోని శ్రీ పంచాచార్య బసవ సేవాసదన్ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఆరూర్ లక్ష్మి శ్రీధర్ కుటుంబ సభ్యుల వివాహ వేడుకలు అంగరంగ వైభవంగా ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు హాజరై వధువు అన్నపూర్ణ, వరుడు దుర్గా ప్రసాద్ లను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఇట్టి సందర్భంగా పులిమామిడి రోజు వివాహ వేడుక అనేది రెండు కొత్త కుటుంబాల మరియు రెండు జంటల కలయిక అని అన్నారు. ఈ వేడుకను ఇంత చక్కగా నిర్వహించిన ఆరూర్ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ వైద్యం గోపి ప్రియాంక పవన్ కుమార్, మిత్రులు నక్క ప్రభాకర్, బల్లెం లక్ష్మయ్య భారతమ్మ, రాజేష్, సతీష్, మన్నె విజయ్ యాదవ్, చిదానందం, మిత్రులు కూచి శ్రీనివాస్, మదుపతి కిరణ్, అల్లుడు మాలె శ్రీనివాస్, సోమ శంకర్ మొదలగు వారు పాల్గొన్నారు.

## 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం ( ఈసీఐ ) అధికారిక ఆమోదం



(జర్నలిస్ట్ ఫైల్) మహేశ్వరం మే 1 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో.. టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి మాట్లాడుతూ...?తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో నేడు ఒక చారిత్రాత్మక ఘట్టం ఆవిష్కృతమైంది. సామాజిక తెలంగాణ సాధనే ఏకైక ధ్యేయంగా మనం స్థాపించుకున్న 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) అధికారికంగా ఆమోదముద్ర వేసిందని తెలియజేయడానికి నేను ఎంతో గర్విస్తున్నామని టిఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మేడ్చల్ రామిడి వెంకట్ రెడ్డి, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు మంచిరెడ్డి విజయ్ కిరణ్ రెడ్డి అన్నారు మేడ్చల్ లోని అద్వయ కన్వెన్షన్ లో జరిగిన సభలో టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావాన్ని జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవితమ్మ ప్రకటించిన విషయం విదితమే. నాటి ఆ ప్రకటనకు నేడు చట్టబద్ధత లభించింది. ఈరోజు బంజారాహిల్స్ లోని కవితమ్మ నివాసంలో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు స్వయంగా విచ్చేసి, పార్టీకి ఆమోదం తెలుపుతూ అధికారిక లేఖను.అందజేశారు. ఇది తెలంగాణ ప్రజానీకం ఆకాంక్షలకు దక్కిన తొలి విజయంసబ్బండ వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా 'తెలంగాణ రక్షణ సేన' పార్టీ "పాంచజన్యం" పేరుతో ఐదు ప్రధాన అంశాలతో ముందుకు వెళుతుంది: కేజీ నుంచి పీజీ వరకు ప్రతి బిడ్డకూ నాణ్యమైన ఉచిత విద్య.?పేదలందరికీ కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య సేవలు.అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్, వ్యవసాయానికి పూర్తిస్థాయి మద్దతు.?సింగిల్ నోటిఫికేషన్ ద్వారా 4 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, మరియు యువతకు రూ. 2 లక్షల నుండి రూ. 20 కోట్ల వరకు స్వయం ఉపాధి రుణాలు.?అన్ని వర్గాలకు సమన్యాయం, రాజకీయ పాలనలో సమాన ప్రాధాన్యత.?ఈ చారిత్రాత్మక నిర్ణయానికి ఆమోదం తెలిపిన కేంద్ర ఎన్నికల సంఘానికి వారు హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల గొంతుకను వినిపించేందుకు, వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు పుట్టిన ఈ 'టీఆర్ఎస్' పార్టీ తెలంగాణ భవిష్యత్తును పునర్నిర్మిస్తుందని రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కప్పటి పాండురంగారెడ్డి అన్నారు

## వెంకయ్య నాయుడు చే అన్నం కు ఘన సత్కారం




హైదరాబాద్, ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : హైదరాబాద్ శిల్పకళ వేదికలో శ్రీనివాస శ్రీ రామానుజన్ ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మ అమరేష్ సభాధ్యక్షులు మోతే చిరంజీవి సభాధ్యక్షులుగా హైదరాబాద్ లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విద్యార్థినీ విద్యార్థులు జిల్లా స్థాయి రాష్ట్రస్థాయిలో ప్రథమ , ద్వితీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు మెమొంటోస్, ప్రశంసా పత్రాలు ఇచ్చే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వెంకటనారాయణ, బ్లడ్ యాప్ సృష్టికర్త డాక్టర్ జై జగదీష్ బాబు ఎలమంచిలి ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అన్నం శ్రీనివాసరావు చేస్తున్న సేవలకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు చే మెమెంటో బహుకరించి ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు, రాష్ట్ర మంత్రులు అన్నం శ్రీనివాసరావు సేవలను ప్రశంసించారు. రాష్ట్ర మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఈ కార్యక్రమంలో వేలాదిమంది విద్యార్థులు తల్లిదండ్రులు అధ్యాపకులు రెండు రాష్ట్రాల పరిధిలోని పలువురు పాల్గొన్నారు.






## ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా షీ టీమ్ ఆధ్వర్యంలో మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు




మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : సంగారెడ్డి ప్రతినిధి: ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ ఆదేశానుసారం గురువారం రోజున సంగారెడ్డి జిల్లా షీ టీమ్ ఆధ్వర్యంలో ఐటిఐ సంగారెడ్డి, గ్లోబల్ గ్రీన్ కంపెనీ జహీరాబాద్, బోరెంచ టెంపుల్ వద్ద మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలు అనే అంశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా షీ టీం ఎస్ఐ పూలభాయ్ మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, షీ టీమ్ బృందాలు నిరంతరం వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్నారు. ఈ సందర్భంగా మహిళలపై చూపుతున్న లింగ వివక్షత, పితృస్వామ్య వ్యవస్థ, పని ప్రదేశంలో మహిళలపై జరుగుతున్న లైంగిక వేదింపులు, బాల్య వివాహాలు, సైబర్ నేరాలు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. అత్యవసర పరిస్థితుల్లో సంప్రదించవలసిన నంబర్లు 100, 112, 1930, 1098 మరియు సంగారెడ్డి షీ టీమ్ నంబర్ 8712656772 గురించి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఎస్ఐ పూలభాయ్, సిబ్బంది కలిసి మహిళల భద్రత, బాలల రక్షణపై ముఖ్యమైన అంశాలపై అవగాహన కల్పించారు.



## మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం

మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్



మంథని, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : మంథని మున్సిపల్ కార్యాలయములో బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ ఓడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్ .మనోహర్ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమములో మున్సిపల్ కార్యాలయమునకు అవసరమగు అంశాలు కౌన్సిల్ సభ్యులతో చర్చించి అమోదించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి , పాలక సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడిగా నాగరాజ్ గౌడ్ మాట్లాడుతూ!



మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : సంగారెడ్డి ప్రతినిధి:నాపై నమ్మకం ఉంచి సదాశివపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చినందుకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి, మా ప్రియతమ నాయకుడు టిపిసిసి వర్కింగ్ ప్రటిపిసిసి జగ్గారెడి కి, టీజీఐఐసీ చైర్మన్, డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి కి, చేర్యాల అంజన్న కి,సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి కి, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్,మున్సిపల్ కౌన్సిలర్ లకు, ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మహిళా కాంగ్రెస్ నాయకులు ఎశీబ్ష్ణ జశీఅస్త్రతీవంం నాయకులు చీూఖ× నాయకులకు ... నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. సదాశివపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా విధి నిర్వహణలో పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తల సమన్వయంతో అందరి సహాయ సహకారాలు ఉంటాయని ఆశిస్తున్నాను. ఇకముందు పార్టీ నిర్వహించే కార్యక్రమాల్లో అందరినీ కలుపుకుంటూ పోతూ పార్టీని మరింత బలోపేతం చేస్తానని అన్నారు.

## వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వార్షిక క్రీడోత్సవం




వికారాబాద్ మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : వికారాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వార్షిక క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ క్రీడా పోటీలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో విజేతలైన వారికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.వి. గీతా లక్ష్మీ పట్నాయక్ బహుమతులు అందజేశారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపల్ మాట్లాడుతూ




కళాశాలలో ఉన్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తూ విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులు విద్యలోనే కాకుండా వివిధ రంగాలలో సేవలు అందించే స్థాయికి ఎదగాలని, తమ తల్లిదండ్రులు మరియు గురువులను ఎప్పటికీ మరువకూడదని సూచించారు.ఈ కళాశాల 2021లో ప్రారంభమై గత నాలుగు సంవత్సరాలుగా వికారాబాద్ పట్టణంలోని పేద విద్యార్థులకు ఆశాజ్యోతి గా నిలుస్తోందని అధ్యాపక బృందం మరియు విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు మరియు ఇతర సిబ్బంది పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## కల్వకోల్ గ్రామంలో గుడిసెలు రేకుల ఇండ్లు లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తాం

= సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ. కల్వకోల్ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసిన = సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ



(జర్నలిస్ట్ ఫైల్) మహేశ్వరం మే 1 : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కల్వకోలు గ్రామంలో.. గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి ఆధ్వర్యంలో.. ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ చేయడం జరిగింది.. గ్రామంలో జ్ఞానాది రమ్యకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది నిర్మాణం సర్పంచ్ మాట్లాడుతూ ఇంకా ఎవరైనా ఇందిరమ్మ ఇండ్లు కట్టుకోవాలి అనుకునే వాళ్ళు ముందుకు రావాలి.. గ్రామంలో గుడిసెలు రేకులు ఇండ్లు లేకుండా చేస్తాం.. అంటూ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ జనార్ధన్ గౌడ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు సాయిని గోపాల్ రెడ్డి అరటి కుమార్ శ్రీనివాస్ చారి వినయ్ చారి పరమేష్ చారి ప్రభాకర్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది...

## సంగెంలో టీబీ నివారణకు ఉచిత ఎక్స్‌రే శిబిరం



కేశంపేట, (జర్నలిస్ట్ ఫైల్) : టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా సంగెం గ్రామంలో ప్రత్యేక ఎక్స్‌రే క్యాంప్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ వేణుగోపాల చారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి, గ్రామ ప్రజలకు ఉచితంగా ఛాతీ ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు. క్షయవ్యాధి నిర్మూలన లక్ష్యంగా నిర్వహించిన ఈ శిబిరంలో వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అనుమానాస్పద లక్షణాలపై పరీక్షలు చేపట్టారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..క్షయవ్యాధి ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, ఎక్కువకాలంగా దగ్గు, బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. రంగారెడ్డి జిల్లా నుండి వచ్చిన మొబైల్ ఎక్స్‌రే యూనిట్ ద్వారా గ్రామస్థులకు ఆధునిక వైద్య సేవలు అందించటం విశేషంగా నిలిచింది.వైద్యాధికారి డాక్టర్ నికిత మాట్లాడుతూ, టీబీ నిర్మూలనలో ప్రతి ఒక్కరి సహకారం అవసరమని, ప్రభుత్వ సేవలను ప్రజలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ క్యాంప్ ద్వారా గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత జాగ్రత్తగా ఉండాలని, అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆరోగ్య సిబ్బంది మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం..



కేశంపేట, (జర్నలిస్ట్ ఫైల్) : కేశంపేట మండలం వేముల నర్వ గ్రామానికి చెందిన మోటె బుచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ కుటుంబానికి ఆర్థిక సహాయంగా ఐదువేల రూపాయలను గ్రామ సర్పంచ్ పల్లె ముని సువర్ణ నరసింహులు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిర్ర చంద్రయ్య, ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు చిర్ర శ్రీను, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిర్ర రాజు, సెల్ ఓ జి రామచంద్రయ్య, పెద్ద కుర్మ ఆవ ఆంజనేయులు,కటిక యాదయ్య లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యా...!- ఇప్పటికైనా మాకు న్యాయం చేయండి

### - పువ్వాడ ఉదయ్ నగర్ బాధితుల ఆక్రందన



ఖమ్మం, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : అయ్యా.. ఇకనైనా మాకు న్యాయం చేయండి అంటూ పువ్వాడ ఉదయ్ నగర్ కు చెందిన బాధిత మహిళలు వేడుకుంటున్నారు. గతంలో పుష్కర కాలం క్రితం సాగర్ కాల్వ పైన గుడిసెలు వేసుకున్న తమను అక్కడి నుంచి తొలగించి కోయచెలక రెవెన్యూ సర్వే నంబర్ 192లో, పువ్వాడ ఉదయ్ నగర్ లో సుమారు 72 గజాల స్థలాన్ని ఆ నాటి అధికార యంత్రాంగం తమకు ప్లాటు ఇచ్చిందని బాధిత మహిళలు కాశబోయిన అలివేలు మంగ, ఓర్సు రంగమ్మ, బత్తుల సుభద్ర, బత్తుల నాగేంద్ర, జోగు భాగ్యమ్మలు తెలిపారు. మాలో కొంతమందికి 58 జీఓను అనుసరించి క్రమబద్ధీకరణ చేయగా మరి కొంత మందికి ఇందిరమ్మ పథకం క్రింద ఇళ్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా తమలో కొందరు ఇంటి నిర్మాణాలు చేసుకోగా అందులో కొందరికి ఇంటి నెంబర్లు జారీ అయ్యాయని, మరి కొందరికి నిర్మాణంలోనే ఉన్నాయని చెప్పారు. తమ పక్కనే ఖాళీ జాగా ఉండగా రత్నకుమారి అనే మహిళ ఇది తన ప్రైవేటు స్థలం అని ప్రకటించగా రెవెన్యూ, పంచాయతీ, పోలీస్ వర్గాలు ఆ స్థలం ఆమెదంటూ సపోర్ట్ చేశారు. ఆ స్థలం పొందిన సదరు మహిళ తమ ప్లాట్లు కూడా కబ్జా చేసేందుకు తమ ప్లాట్లు కూడా ప్రైవేటు భూ భాగంలో ఉన్నాయని ఆమె నోటీసులు పంపించిందని ఆందోళన వ్యక్తం చేశారు. పువ్వాడ ఉదయ్ నగర్ వెలసిన నాటి నుంచి నేటి వరకు పువ్వాడ ఉదయ్ నగర్ లో భూ సంబంధిత వివాదాలే రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, తమ లాంటి బాధితులు ఇంకో వైపు ఉన్నారని తెలిపారు. తమలో కొందరికి ఇప్పటి వరకు ఇంటి నెంబర్లు కేటాయించక పోవడం దారుణమని అదే విధంగా పూర్తయిన ఇళ్లకు ఫొటోలు తీసి నిధులు మంజూరు కాకుండా నిత్యం తమను పంచాయతీ కార్యాలయానికి కార్యదర్శి తిప్పుకుంటున్నాడని విమర్శించారు. పంచాయతీ కార్యదర్శి అడిగిన విధంగా తాము డబ్బులు సమర్పించక పోవడం వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని అన్నారు. ఇటీ వల తమపై అకారణంగా రత్నకుమారి అనే మహిళ పోలీస్ స్టేషన్ లో కేసు వేయడం జరిగిందని పేర్కొన్నారు. రత్నకుమారి కుమారుడు నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో తాము అడ్డుకున్నట్లు ఆరోపిస్తూ.. రత్న కుమారి చేత కేసులు పెట్టారని వాపోయారు. ఆ నిర్మాణాల సమయంలో తాము ఈ అంశం కోర్టులో ఉండగా నిర్మాణాలు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించిన పాపానికి కేసులు ఎందుకు పెట్టారని అడిగినందుకే కసులు పెట్టారని ఆరోపించారు. రెవెన్యూ, పంచాయతీ అధికారులే కాకుండా పోలీసు అధికారులు సైతం తమకు అండగా ఉండకుండా రత్నకుమారికి మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు. అయ్యా ఇప్పటికైనా తమకు న్యాయం చేయాలని పువ్వాడ ఉదయ్ నగర్ కు చెందిన మహిళలు పేర్కొంటున్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



ఖమ్మం, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం జిల్లా రావాణా శాఖ కార్యాలయం నందు వేసవి తీవ్రత దృష్ట్యా కార్యాలయానికి వచ్చే ప్రజల కోసం తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్ గజ్జెల్లి వెంకన్న అధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారం రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ, డిసిసి మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జేఎన్ శ్రీనివాసరావు, ఇంచార్జి ఆర్ టి ఓ ఏఓ రవి, ఎం విఐ స్వర్ణలత, టి నాగభూషణం, వెంకటప్పయ్య, హరి, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెజండ్ల సాయి కుమార్,యస్.సి.సెల్ అధ్యక్షులు బోడ్డు బోందయ్య,బాలాజీ నాయక్,మూడుమూంతల గంగారాజు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## దత్తత తీసుకోవడం చట్ట విరుద్ధం ఎంపీడీవో బన్సీ లాల్

**హాస్పిటల్ నుంచి లేదా దళారుల ద్వారా పిల్లల్ని అనధికారికంగా.దత్తత తీసుకోవడం చట్ట విరుద్ధం... ఎంపిడివో బన్సీలాల్. అనధికార దత్తత వల్ల వచ్చే ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమం దత్తత అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఫరూక్నగర్ ఎంపీడీవో బన్సీలాల్ మరియు సిడిపిఓ ఉదయ**



షాద్నగర్ నియోజకవర్గం మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : హాస్పిటల్స్ నుండి లేదా దళారుల ద్వారా పిల్లల్ని అనధికార దత్తత తీసుకోవడం చట్ట విరుద్ధమని స్థానిక ఎంపీడీవో బన్సీలాల్ అన్నారు. ఈరోజు ఫరూక్ నగర్ మండల్ ఎంపీడీవో కార్యాలయంలో షాద్ నగర్ సిడిపిఓ ఉదయ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దత్తత అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా ఫరూక్నగర్ మండల్ ఎంపీడీవో బనిసిలాల్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చట్టబద్ధ దత్తత ప్రక్రియ మరియు అనధికార దత్తత వల్ల వచ్చే ప్రమాదాల గురించి మరియు వాటి రక్షణ ల గురించి ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయ మరియు సంధ్య విపులంగా వివరించారు. పిల్లల్ని దత్తత తీసుకోవాలనుకునే పెళ్లయిన జంట కనీసం 2 ఏళ్ల కలిసి ఉండాలని, ఇద్దరి వయసు కలిపి పిల్లవాడి కన్నా 25 ఏళ్లు ఎక్కువ ఉండాలని , ఒంటరి మహిళ ఏ వయసు బిడ్డనైనా దత్తత తీసుకోవచ్చునని, ఒంటరి పురుషుడు మాత్రం ఆడపిల్లను దత్తత తీసుకోవడం వీలు కాదని ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయ చెప్పారు. దత్తత తీసుకునే వారి వయసు కనీసం 25 ఏళ్లు నుండి గరిష్టం 55 ఏళ్ల లోపు ఉండాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సంధ్య చెప్పారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఉదయ మాట్లాడుతూ పిల్లల్ని దత్తత తీసుకునేవారికి ఆ పిల్లలను పోషించే స్తోమత ఉందా లేదా, పిల్లల్ని చదివించే స్తోమత ఉందా లేదా అని బాలల సంరక్షణ కేంద్రం వారు అన్ని ఎంక్వయిరీలు చేసి పిల్లలని దత్తతగా ఇస్తారని చెప్పారు. కొంతమంది పిల్లల్ని దత్తత తీసుకొని వారిని చదివించలేక పోషించలేక ఇతరులకు అమ్ముకునేవారు ఉంటారని అలాంటి వారితో జాగ్రత్తగా ఉండాలని తెలియజేసారు.తదుపరి హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో, తండాలలో కొంతమంది తల్లితండ్రులకు ఎక్కువ మంది ఆడపిల్లల సంతానం ఉంటే , వారు వాళ్ళ పిల్లలని వేరే వాళ్లకు అమ్ముతున్నారని , అలాంటి విషయాలు గ్రామాల్లో పనిచేస్తున్న ఆశాలకు, అంగన్వాడీ టీచర్లకు, విలేజ్ సెక్రెటరీ వాళ్లకి తెలిస్తే అట్టి విషయాన్ని వెంటనే హెల్ప్ లైన్ నెంబర్ 1098 వారికి లేదా పోలీసు శాఖ వారికి తెలియజేయాలని సూచించారు. పిల్లల్ని చట్ట విరుద్ధంగా అమ్మడం మరియు కొనడం రెండు కూడా తప్పేనని, వారి ఇద్దరికీ కూడా సెక్షన్ 80 & 81 ప్రకారంగా మూడు సంవత్సరముల జైలు శిక్ష, మరియు లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని జె.శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్ తెలియజేశారు. తదుపరి ఎంపీడీవో బన్సీలాల్ మాట్లాడుతూ అనాధ పిల్లల్ని , పిల్లలు లేని తల్లిదండ్రులు వారికి కావలసిన పిల్లల్ని, డైరెక్ట్ గా హాస్పిటల్ నుంచి లేదా దళారుల ద్వారా పిల్లల్ని అనధికార కంగా దత్తత తీసుకోవడం అనేది చట్ట విరుద్ధమని చెప్పారు. అలా తీసుకున్న వారికి సెక్షన్ 80 ప్రకారంగా మూడు సంవత్సరంల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల జరిమానా, మరి ఒకసారి రెండు కూడా వర్తిస్తాయని ఎంపీడీవో బన్సీలాల్ చెప్పారు. అందువలన పిల్లలు లేని వారు ఎవరైనా పిల్లలు కావాలంటే బాలల సంరక్షణ కేంద్రం నుండి అధికారకంగా, చట్టబద్ధతగా పిల్లల్ని దత్తత తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల్ ఎంపీడీవో బన్సిలాల్, సిడిపిఓ ఉదయ, హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు , ఏ ఈ ఓ జంగయ్య, రజియా సుల్తాన, ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయ, సంధ్య, మరియు అంగన్వాడీ టీచర్లు , విలేజ్ సెక్రటరీ లు మరియు ఆశలు మొదలగు వారు పాల్గొన్నారు..

## ఖమ్మంలో భగ్గుమంటున్న ఎండలు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, ప్రజల జీవనంపై తీవ్ర ప్రభావం

ఖమ్మం, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : ఖమ్మం నగరంలో వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకు ప్రమాదకర స్థాయికి చేరుకుంటున్నాయి. ఉదయం 11 గంటలు దాటితేనే సూర్యుడు బగ్గుమంటూ మండిపోతుండగా మధ్యాహ్నం సమయానికి బయట అడుగుపెట్టడం కూడా కష్టసాధ్యంగా మారింది. తీవ్ర ఎండల కారణంగా ప్రజలు అవసరం లేకుండా బయటకు రావడాన్ని పూర్తిగా తగ్గించుకున్నారు. ఫలితంగా నగరంలోని ప్రధాన రహదారులు కూడా మధ్యాహ్న వేళల్లో నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి.ఈ ఏడాది ఎండలు గత సంవత్సరాలతో పోలిస్తే మరింత తీవ్రంగా ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల పైబడి నమోదవుతుండగా వేడి గాలులు ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. ఉదయం నుంచే ఎండ కిరణాలు గట్టిగా పడటంతో రోజువారీ పనులు కూడా అంతరాయం చెందుతున్నాయి. చిరు వ్యాపారులు, తోపుడు బండ్లపై వ్యాపారం చేసే వారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. కస్టమర్లు లేకపోవడంతో రోజువారీ ఆదాయం దాదాపు నిలిచిపోయింది. ఎండలో గంటల తరబడి నిలబడలేక చాలామంది వ్యాపారులు మధ్యాహ్నం దుకాణాలు మూసివేస్తున్నారు. కొన్ని చోట్ల చల్లని పానీయాలు, జ్యూస్, ఐస్‌క్రీమ్ విక్రయాలు కొంతవరకు పెరిగినా, ఇతర చిన్న వ్యాపారాలు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నాయి. ఇక వ్యవసాయ రంగంపైనా ఎండల ప్రభావం పడుతోంది. భూగర్భ జలాలు తగ్గిపోవడం, బావులు ఎండిపోవడం వంటి సమస్యలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. సాగు నీటి కొరతతో పంటలు ఎండిపోతాయేమో అన్న భయం వ్యక్తమవుతోంది. పశువులకు నీరు, మేత కొరత కూడా పెరుగుతోంది.విద్యార్థుల పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే సమయంలో ఎండ తీవ్రతను తట్టుకోవడం కష్టంగా మారుతోంది. కొందరు విద్యాసంస్థలు ఉదయం వేళల్లోనే తరగతులు నిర్వహించేలా సమయాలను మార్చుతున్నప్పటికీ, పూర్తి ఉపశమనం మాత్రం కనిపించడం లేదు. తల్లిదండ్రులు పిల్లల ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.వైద్య నిపుణులు ఎండల ప్రభావంపై హెచ్చరికలు జారీ చేస్తున్నారు. డీహైడ్రేషన్, సన్‌స్ట్రోక్, తలనొప్పి, అలసట వంటి సమస్యలు పెరుగుతున్నాయని చెబుతున్నారు.

ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణీలు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. తరచుగా నీరు తాగడం, కొబ్బరి నీరు, మజ్జిగ వంటి ద్రవాలను తీసుకోవడం, తేలికపాటి దుస్తులు ధరించడం, నేరుగా సూర్యకాంతికి గురికాకుండా ఉండడం వంటి సూచనలు ఇస్తున్నారు. ఎండల తీవ్రత కారణంగా విద్యుత్ వినియోగం కూడా భారీగా పెరిగింది. కూలర్లు, ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు ఎక్కువగా ఉపయోగించడం వల్ల విద్యుత్ డిమాండ్ అధికమైంది. కొన్నిచోట్ల విద్యుత్ అంతరాయాలు ఏర్పడి ప్రజలు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి అవసరం కూడా పెరగడంతో మున్సిపల్ సరఫరాపై ఒత్తిడి పెరిగింది. పాలకవర్గాలు ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొన్ని చర్యలు చేపట్టాలని భావిస్తున్నాయి.

ముఖ్య ప్రాంతాల్లో తాగునీటి సదుపాయాలు, నీడ ఏర్పాట్లు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు అవసరమని ప్రజలు కోరుతున్నారు. అలాగే నగరంలో చెట్ల పెంపకం, పచ్చదనం పెంచడం ద్వారా భవిష్యత్తులో ఉష్ణోగ్రతలను తగ్గించే చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. మొత్తంగా ఖమ్మంలో పెరుగుతున్న ఎండలు ప్రజల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, అవసరమైన జాగ్రత్తలు పాటించడం తప్పనిసరిగా మారింది. వేసవి కాలం ముగిసే వరకు ఈ తీవ్రత కొనసాగవచ్చని భావిస్తున్నారు.

## వడదెబ్బ నివారణ పోస్టర్ల ఆవిష్కరణ

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వడదెబ్బ నివారణ పోస్టర్ల ఆవిష్కరణను జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ కె.కిరణ్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ బి.రాజశ్రీ తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ....జిల్లాలో తీవ్రమైన వడగాలులు వేస్తున్నయని,వేసవికాలం ఎండ తీవ్రత రోజు రోజుకు పెరుగుతూ ఉండడం,వడగాలులు తీవ్రత పెరగడం వల్ల జిల్లా ప్రజలు వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ మాట్లాడుతూ..ముఖ్యంగా వడదెబ్బ సంబంవిశించినప్పుడు తీవ్రమైన శరీర ఉష్ణోగ్రత పెరగడం,తీవ్రమైన తలనొప్పి,నాడి వేగంగా కొట్టుకోవడం,నాలుక ఎండిపోవడం,శరీరంలో నీటి శాతం కోల్పోవడం,పాక్షిక లేక పూర్తిగా అపస్మారకానికి చేరుకొని స్పృహ కోల్పోవడం జరుగుతుందని తెలియజేశారు.ప్రథమ చికిత్సలో భాగంగా వడదెబ్బకు గురి అయిన వ్యక్తిని త్వరగా నీడ గల ప్రదేశానికి చేర్చి శరీరాన్ని చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవాలి,వడదెబ్బ తగిలిన వారికి ఉప్పు కలిపిన మజ్జిగను,కొబ్బరి నీళ్లను,నిమ్మరసంలో గ్లూకోజు,ఓఆర్ఎస్ కలిపిన నీటిని త్రాగించాలన్నారు.ప్రథమ చికిత్స చేసిన వెంటనే ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రానికి లేదా ప్రభుత్వాసుపత్రికి తరలించాలని సూచించారు.ఎండాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రధానంగా బయట తిరగడం,ఆడటం చేయరాదు తప్పనిసరీ పరిస్థితిలో ఎండలోకి వెళితే గొడుగు,టోపీ,చల్లని రుమాళ్లను తప్పక ధరించాలి,తెల్లని నూలు వస్త్రాలు మాత్రమే వాడాలి.నీరు,ఇతర ద్రవ పదార్థాలు వీలైనంత ఎక్కువగా తీసుకోవాలి,మత్తుపానియాలు తీసుకోరాదు,వడదెబ్బకు గురైన వారికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రం లేదా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలి అత్యంత అవసరం అయితేనే బయటకు వెళ్లాలని ముఖ్యంగా పిల్లలు వృద్ధులు గర్భిణీ స్త్రీలు అనారోగ్యంతో బాధపడేవారు జాగ్రత్తగా ఉండాలి.ఎండ తీవ్రత వేడిగా ఉన్న రోజులలో తప్పనిసరిగా చేయవలసినవి ఏమిటంటే గొడుగు వాడడం,తెలుపు రంగు గల పలుచటి కాటన్ వస్త్రాలు ధరించడం,టోపీ,రుమాలు పెట్టుకోవడం ఉప్పు కల్పిన మజ్జిగ లేదా గ్లూకోజు కలిపిన నీరు త్రాగలి,ఓరల్ డిహైడ్రేషన్ ద్రావణం త్రాగడం,వడదెబ్బకి గురైన వారిని శీతల ప్రాంతానికి వెంటనే తీసుకువెళ్లడం.తడి గుడ్డతో శరీరం అంతా రుద్దుతూ ఉండడం,ఐస్ నీటిలో బట్టలు ముంచి శరీరం అంత తుడవాలి,శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల లోపల వచ్చేవరకు ఐస్ వాటర్ బట్టతో శరీరాన్ని తుడుస్తూ ఉండాలి.ఫ్యాన్ కింద ఉండాలి,వడదెబ్బకు గురి అయిన వారిలో మంచి మార్పులు లేనిచో,శీతాకాల వాతావరణంలో దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి,మంచినీళ్లు ఎక్కువసార్లు తీసుకోవాలి,ఇంటి నుంచి బయటకు వెళ్లే ముందు ఒక గ్లాస్ మంచినీళ్లు త్రాగి వెళ్లాలి,ఎండలో బయట నుంచి వచ్చిన వెంటనే ఒక మాదిరైన చల్లని నిమ్మరసం గాని,కొబ్బరి నీళ్ళు లేదా చల్లని మజ్జిగ త్రాగాలి,తీవ్రమైన ఎండలో బయటకు వెళ్ళినప్పుడు తల తిరుగుట మొదలైన అనారోగ్య సమస్యలు ఏర్పడితే దగ్గర్లో ఉన్న



వైద్యుల్ని సంప్రదించి ప్రాథమిక చికిత్స పొంది వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్త పడాలి.తప్పనిసరి పరిస్థితుల్లో ఎండలో బయటకు వెళ్లాల్సి వచ్చినప్పుడు తల తిరుగుట మొదలైన అనారోగ్య సమస్య ఏర్పడితే దగ్గర్లో ఉన్న వైద్యుల్ని సంప్రదించాలి. వడ దెబ్బకు గురి అయిన వారు చేయకూడని పనులు వంఖ్యంగా సూర్యకిరణాలకు,వేడిగాలికి ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు గురికాకూడదు,గొడుగు లేకుండా ఎండలో తిరగరాదు,వేడి నీటిలో ముంచిన బట్టతో తుడవరాదు,దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకు వెళ్లడంలో నిర్లక్ష్యం,ఆలస్యం,చేయరాదు.ఎండలో బయట నుండి వచ్చిన వెంటనే ఇంటిలో తీపి పదార్థాలు,తేనె తీసుకోరాదు,శీతల పానీయములు,మంచు ముక్కలు తీసుకుంటే గొంతుకు సంబంధించిన అనారోగ్యము ఏర్పడుతుంది.వడదెబ్బ నివారణకై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది. క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బందిని అప్రమత్తం చేసి ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకునేలా సిద్ధం చేయడం జరిగింది.జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో రాపిడ్ రెస్పాన్స్ టీమ్లను ఏర్పాటు చేయడం జరిగింది.క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు ఆశాలు వారి వారి గృహ సందర్శనలో ప్రథమ చికిత్స మందులతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను తమ వద్ద ఉంచుకొని గృహ సందర్శనం లో వడదెబ్బకు గురైన వ్యక్తులకు ఓఆర్ఎస్ ప్యాకెట్స్ అందజేయడం జరుగుతుంది అన్నారు.ఉపాధ...

## ప్రజావాణి కి విశేష స్పందన : కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు

ఖమ్మం, మే 1 (జర్నలిస్ట్ ఫైల్) : జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల సహకారంతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానకి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ లు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా లోని ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేసే ఉద్దేశంతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశానుసారం , టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల సహకారంతో ఈ ప్రజా దర్బార్ కార్యక్రమమును నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు వ్యవహరిస్తారని అన్నారు. తదనంతరం హాజరైన ప్రజలు,కార్యకర్తలు విజ్ఞాపన పత్రాలు అందజేశారని ఆయా ప్రాంతాల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, ఈ ప్రజా ధ్బర్భార్ పేరును ప్రజావాణి గా మార్పు చేస్తున్నామని అన్నారు. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర గిడ్డంగులు సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంచి ఉద్దేశంతో ప్రజా సంక్షేమం



కొరకు కార్యక్రమం తీసుకొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ని అభినందించారు. అదే విధంగా జిల్లా ప్రజలు,కార్యకర్తలు ఈ ప్రజావాణి కార్యక్రమమును వినియోగించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ముందుగా ప్రజావాణి కార్యక్రమం తీసుకొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కు అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమం ఆశామాషీ కార్యక్రమం కాదని జిల్లా ప్రజలు వారి సమస్యలపై కాంగ్రెస్ ఆఫీస్ కు వస్తారని అటువంటి వారికోసం, ప్రజా అవసర నిమిత్తం ఈ కార్యక్రమం తీసుకున్నారని , ఈ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ల దృష్టికి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ద్వారా వివరించి సమస్యల పరిష్కరనకు పాల్పడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా ఐ యన్ టి యు సి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, పి సి సి సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు తూములూరి లక్ష్మీ నరసింహారావు, కళ్ళెం వెంకటరెడ్డి,పసుపులేటి దేవేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శులు వల్లూరి పట్టాభి,కిలారి అనిల్,మహ్మద్ హఫీజుద్దీన్, పులిబండ్ల చిట్టిబాబు,కంచర్ల వెంకటనర్సయ్య,మామిడి వెంకన్న,ధారావత్ బాబు, జిల్లా అధికార ప్రతినిధులు కల్వకుంట్ల గోపాల్, కర్నాటి రామారావు, జిల్లా కార్యదర్శులు చింతమల్ల రవి, బోజెడ్ల సత్యనారాయణ, దామా స్వరూప, ఇజ్జగాని శ్రీలత, నర్రా భద్రకాళి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏలూరి రవికుమార్,రంగా జనార్ధన్, గజ్జి సూర్యనారాయణ తదితర నాయకులు పాల్గొన్నారు.



# కార్మికుల ఐఖ్యతను చాటే పండుగ మేడే



○ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్) :** మే డే, ప్రపంచ కార్మికుల ఐఖ్యతను చాటే పండుగ రోజని, కూటమి ప్రభుత్వంలో కార్మికుల రక్షణ, సక్షేమం,అభివృద్ధికి తగు ప్రాధాన్యం ఉందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ విద్యుత్ రంగ ఉద్యోగ, కార్మికులకు మే డే, శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు నాడు విద్యుత్ ఉద్యోగ, కార్మికుల సంఘం ఆధ్వర్యంలో, మేడే పర్వదినాన్ని పురస్కరించుకొని,శుక్రవారం విద్యుత్ డి ఈ కార్యాలయం ఎదుట మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

పట్టపద్రులు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మేడే జెండాను ఎగురవేశారు. అమరవీరులకు, నివాళి అర్పించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటిరాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో, తెలుగు నాడు విద్యుత్ ఉద్యోగ, కార్మికుల సంఘం చాలా పెద్ద సంఘమని, కార్మికుల సేవల యొక్క ప్రాధాన్యతను వివరించారు. ప్రతి ఇంట వెలుగులు నింపే విద్యుత్ ఉద్యోగుల సంఘం సమిష్టి బాధ్యతలను గుర్తు చేశారు. కార్మికుల రక్షణ సంక్షేమం అభివృద్ధి కూటమి ప్రభుత్వం ద్వారా ఒనగూరు తుందన్నారు.

ఈ కార్యక్రమంలో రావి చిన్ని, నియోజకవర్గ తెలుగుయువత అద్యక్షులు కోగంటి రోహిత్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పాలడుగు సురేంద్ర, కుదరవల్లి శ్రీనివాసరావు, టిఎన్ టియుసి నాయకులు తాడిబోయిన హరిప్రసాద్, ఈదర వెంకట పూర్ణచంద్, జొన్నాదుల మహేష్, తెలుగు నాడు విద్యుత్ ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# రాష్టానికి ఆర్థిక భారం ఉన్నా... పెన్షన్ల పంపిణీ ఆగదు



○ 14వ డివిజన్లో పెన్షన్ల పంపిణీలో పెమ్మసాని

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** గత ప్రభుత్వం 1వ తేదీన పెన్షన్లు అందించడంలో విఫలమైంది. రాష్ట్రంలో ఆర్థిక భారం ఉన్నప్పటికీ లబ్ధిదారులకు పెన్షన్లను అందించడం కూటమి ప్రభుత్వ కట్టుబాటుకు నిదర్శనం. ప్రతి నెల 1వ గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు.

గుంటూరు తూర్పు నియోజకవర్గం పరిధిలోని 14వ డివిజన్, రామ్ – రహీమ్ కాలనీలో జరిగిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి ఒ కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నజీర్ అహ్మద్ తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ వృద్ధులు, వికలాంగులు , ఇతర అర్హులైన వారికి సమయానికి పారదర్శకంగా కూటమి ప్రభుత్వం పెన్షన్లు అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇతర రాష్ట్రాల్లో పెన్షన్ మొత్తాలు తక్కువగా ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్లో అధిక మొత్తంలో పెన్షన్లు అందిస్తున్నామని, దివ్యాంగులకు నెలకు రూ. 6000లు, పూర్తిగా వికలాంగులైన వారికి రూ. 15000ల వరకు పెన్షన్ అందిస్తున్నామని వివరించారు. ఈరోజు గుంటూరు ఈస్ట్, గుంటూరు వెస్ట్, ప్రత్తిపాడు ప్రాంతాల్లో కలిపి సుమారు రూ. 25 కోట్ల విలువైన పెన్షన్లను లబ్ధిదారులకు అందజేశామన్నారు. అదేవిధంగా 86 మంది కొత్త లబ్ధిదారులకు కూడా పెన్షన్లు మంజూరు చేయడం తెలిపారు.

# సీలింగ్ భూములు క్రమబద్ధీకరణకు అవకాశం

○ డిసెంబరు 31వ తేదీ లోగా దరఖాస్తులు సమర్పించాలి



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** సీలింగ్ భూములు క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తెలిపారు. పట్టణ భూ పరిమితులు చట్టం, 1976 ప్రకారము ప్రభుత్వ పరిధిలోనికి వచ్చిన సీలింగ్ భూములు, మిగులు భూములు క్రమబద్ధీకరణకు అవకాశం కల్పించిందని చెప్పారు. తమ ఆధీనములో ఉన్న భూములకు ప్రభుత్వం నిర్ణయించిన రుసుమును చెల్లించి క్రమబద్ధీకరించు కోవచ్చని తెలిపారు. దారిద్ర్య రేఖకు దిగువున, ఎగువున ఉన్న అందరు నిబంధనల మేరకు అర్హత కలిగి ఉంటారని తెలిపారు. సీలింగు భూములను క్రమబద్ధీకరించుకొనుటకు ఇప్పటి వరకూ దరఖాస్తు చేసుకోని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ 241 జి.ఓను జారీ చేసిందని చెప్పారు. ఈ ఉత్తర్వుల మేరకు సీలింగ్ భూములను క్రమబద్ధీకరించుకొనుటకు అర్హులైన వ్యక్తులు ఈ ఏడాది డిసెంబరు 31వ తేదీ లోగా జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సిలింగ్స్, గుంటూరు వారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

క్రమబద్ధీకరణకు చెల్లించవలసిన మొత్తాన్ని రెండు దఫాలుగా – దరఖాస్తు సమయంలో 50 శాతం, ప్రభుత్వం అనుమతి యిచ్చిన తేదీ నుండి ఒక నెల గడువు లోపల మిగిలిన 50 శాతం చెల్లించాలని వివరించారు. 150 చదరపు గజముల వరకు అన్ని అర్హతలు గల వారికి ఉచితంగా డి – పట్టా మంజూరు చేయడం జరుగుతుందని, 150 నుండి 300 చదరపు గజాల వరకు ప్రాథమిక (బేసిక్) విలువలో 15 శాతం చెల్లించాలని, 3 వందల నుండి 5 వందల చదరపు గజాల వరకు బేసిక్ విలువలో 30 శాతం, 5 వందల చదరపు గజాలకు పైబడి ఉంటే బేసిక్ విలువ శత శాతం చెల్లించాలని వివరించారు. క్రమబద్ధీకరించుకొను అర్హులకు కన్వేయన్స్ డీడ్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. 2019 మే 1వ తేదీకి ముందు రిజిష్టర్ అయిన డాక్యుమెంట్ లను మాత్రమే పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు.

క్రమబద్ధీకరణ విలువ చెల్లించిన వారి భూములను వారి సొంత ఖర్చులతో వారి పేరున రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు అవకాశము కల్పించుటయేగాక ప్రభుత్వ నిషేధిత భూముల జాబితా నుండి తొలగించుటకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డి – పట్టా పొందిన వారికి, గతంలో 10 సంవత్సరాల తరువాత మాత్రమే బదలాయింపు చేసే అవకాశం ఉండేదని, ప్రస్తుతం 2 సంవత్సరాలకు బదలాయింపు చేసే అవకాశం ప్రభుత్వం కల్పించిందని పేర్కొన్నారు.

# ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లు పేదలకు అండగా నిలుస్తున్నాయి : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

○ గుంటూరు పశ్చిమ 22వ డివిజన్ శ్రీనివాసరావుపేటలో పెన్షన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి, తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ



**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ లో ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల ద్వారా వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు ఎన్డీయే ప్రభుత్వం అండగా నిలుస్తున్నదని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 22వ డివిజన్ శ్రీనివాసరావుపేట 6వ లైన్లో శుక్రవారం ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతి రావు, ఏపీటీఎస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావులు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ నెల నుండి గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కొత్తగా మంజూరు అయిన పెన్షన్లను ఎమ్మెల్యే గళ్ళా మాధవి లబ్ధిదారులకు అందేశారు

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదలు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలు మరియు ఇతర బలహీన వర్గాలకు అండగా నిలుస్తూ ఎన్టీఆర్ సామాజిక భద్రత పెన్షన్లను సమర్థవంతంగా అందిస్తున్నదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గతంలో పెన్షన్ కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండేదని, ఇప్పుడు ప్రభుత్వం నేరుగా ప్రజల గడపకే సంక్షేమాన్ని చేరవేస్తోందన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సామాజిక భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొన్నారు. వృద్ధుల ముఖాల్లో చిరునవ్వు చూడటమే ప్రభుత్వ లక్ష్యమని, పెన్షన్ అనేది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాకుండా కుటుంబాలకు భరోసా, ఆత్మవిశ్వాసాన్ని అందించే సంక్షేమ పథకమని ఎమ్మెల్యే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా లక్షలాది మంది లబ్ధిదారులకు సమయానికి పెన్షన్లు అందిస్తూ దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని గళ్ళా మాధవి పేర్కొన్నారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రతి అర్హుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నారాయణ రెడ్డి, చింతకాయల వెంకట సాయి,ఆళ్ల హరి, షేక్ నాగుర్, అప్పిశెట్టి రంగా మరియు స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, లబ్ధిదారులు మరియు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో నిర్మలా విద్యార్థుల ప్రతిభ



**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ):** మంగళగిరి మండలం ఆత్మకూరు పరిధిలోని నిర్మలా హైస్కూల్ రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించింది. ఈ విద్యాసంస్థ విద్యార్థులు మెరుగైన ప్రతిభ కనబరిచి విజయపతాకాన్ని ఎగురవేశారు.

ఈ సందర్భంగా విద్యార్థిని అలకా చాందిని 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి స్కూల్ టాపర్గా నిలిచింది. అలాగే కె. వెంకట మనస్వి మరియు జ్యోతికా రాజ్యలక్ష్మి తలో 584 మార్కులు సాధించి విశేష ప్రతిభ చూపించారు. వీరితో పాటు మరో 86 మంది విద్యార్థులు 500కు పైగా మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను పెంచారు. ఈ సంవత్సరం పాఠశాల శతశాతం ఉత్తీర్ణత సాధించడం విశేషంగా నిలిచింది.

ఈ విజయాన్ని పురస్కరించుకుని పాఠశాల ప్రాంగణంలో శుక్రవారం అభినందన కార్యక్రమం నిర్వహించారు. టాప్ 10 ర్యాంకులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జాన్ పాల్, ప్రిన్సిపాల్ రెవరెండ్ సిస్టర్ జ్ఞాన సౌందరి పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సిస్టర్ జ్ఞాన సౌందరి మాట్లాడుతూ, "మా పాఠశాల విద్యార్థులు 86 మంది 500కు పైగా మార్కులు సాధించడం గర్వకారణం అన్నారు. ఈ సంవత్సరం శతశాతం ఫలితాలు సాధించాము. ఈ విజయానికి ఉపాధ్యాయుల కృషి కీలకం" అని తెలిపారు. పాఠశాలలో అందిస్తున్న నాణ్యమైన విద్య, పునాది బలంగా ఉండడం వల్లే పూర్వవిద్యార్థులు వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని పేర్కొన్నారు. విద్యతో పాటు కో–కరిక్యులర్ కార్యకలాపాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి దోహదపడు తున్నాయని చెప్పారు. స్కూల్ టాపర్ అలకా చాందిని మాట్లాడుతూ, "టీచర్లు, ప్రిన్సిపాల్ సహకారం వల్లే ఈ ఫలితం సాధించగలిగాను. డిజిటల్ బోర్డ్స్ ద్వారా పాఠాలు సులభంగా అర్థమవుతున్నాయి" అని తెలిపింది. భవిష్యత్తులో ప్రపంచ టాప్ 10 యూనివర్సిటీలలో ప్రవేశం పొందడం తన లక్ష్యమని వెల్లడించింది. విద్యార్థిని వెంకట మనస్వి మాట్లాడుతూ, చదువుతో పాటు క్రీడలు కూడా విజయానికి తోడ్పడ్డాయని, భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే లక్ష్యముందని తెలిపింది. జ్యోతికా రాజ్యలక్ష్మి భవిష్యత్తులో చార్టెడ్ అకౌంటెంట్గా ఎదగాలని తన ఆకాంక్షను వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఐదు రోజులు ఎండల తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలి

○ 41° సెల్సియస్ నుండి 54° సెల్సియస్ వరకు ఎండ వేడిమి

○ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రావద్దు



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** రానున్న ఐదు రోజుల పాటు జిల్లాలో ఎండల తీవ్రత అధికంగా ఉండనుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ రానున్న ఐదు రోజులలో వేసవి తీవ్రత (హీట్ ఇండెక్స్) అధికంగా ఉంటుందని సూచించింది అన్నారు. 41° సెల్సియస్ నుండి 54° సెల్సియస్ వరకు ఎండ వేడిమి ఉండవచ్చని తెలియజేసిందన్నారు.

గుంటూరు తూర్పు, మేడికొండూరు, కొల్లిపర, మంగళగిరి, పొన్నూరు ఫిరంగిపురం, చేబ్రోలు, పెదనందిపాడు, తాడేపల్లి, తాడికొండ, గుంటూరు పశ్చిమం, పెదకాకాని, కాకుమాను, తెనాలి, వట్టిచెరుకూరు, తుళ్ళూరు, దుగ్గిరాల, ప్రత్తిపాడు మండలాలు ఈ ప్రభావానికి లోన అయ్యే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. అత్యవసర పనులు ఉంటే మినహా ప్రజలు ఎవరు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వం–కు బయటకు రావద్దని ఆయన సూచించారు. అత్యవసర పనులకు బయటకు వస్తే గొడుగు ఉపయోగించాలని, వదులు దుస్తులు ధరించాలని, తగినంత నీటిని తాగాలని సూచించారు. చిన్నారులు, వయసు మీరినవారు బయటకు వెళ్లకుండా కుటుంబ సభ్యులు చూడాలని చెప్పారు. డీ హైడ్రేషన్కు గురికాకుండా అన్నిముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు టోపి, తలపాగా వంటివి ధరించాలన్నారు. చెవుల్లోకి వేడిగాలి వెళ్ళకుండా జాగ్రత్త పడాలని, కళ్ళ రక్షణ కోసం సన్ గ్లాసెస్ ఉపయోగించాలన్నారు. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో తిరగవద్దని సూచించారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలని, అధికారులు ప్రజలకు ఎండ తీవ్రత పట్ల అప్రమత్తం చేయాలని ఆదేశించారు.

**ఆకులవారి తోటలో పించన్లు పంపిణీ చేసిన కలెక్టర్**

ఎన్.టి.ఆర్ భరోసా పించన్లను జిల్లా కలెక్టర్ సి.యం.సాయి కాంత్ వర్మ శుక్రవారం గుంటూరు పట్టణంలోని ఆకులతోటలో పంపిణీ చేశారు. ప్రజలతో మమేకమై యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఏ విధంగా అందుతున్నాయని ఆరా తీసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 2,53,379 మంది పింఛనుదారులకు రూ. 110.50 కోట్లు పంపిణీ జరుగుతుందని చెప్పారు. ఎన్.టి.ఆర్ భరోసా పించన్లను ఎంతో ప్రాధాన్యతతో ప్రభుత్వం పంపిణీ చేస్తుందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలో మొత్తం పింఛన్లలో వృద్ధాప్యపు పింఛన్లు 1,13,860., వితంతువులు 71,608., చేనేతకారులు 3,765., గీతకార్మికులు 443., మత్స్యకారులు 564., ఒంటరి మహిళలు 11,265., చర్మకారులు 866., హిజ్రాలు 67., హెచ్.ఐ.వి బాధితులు 2,580., కళాకారులు 74., డప్పు కళాకారులు 847., దివ్యాంగులు 24,493., వైద్య సంబంధిత పింఛనుదారులు 1,587., సైనిక సంక్షేమం 25., అభయహస్తం 3,932., అమరావతి భూముల సంబంధిత 17,413 పింఛన్లు పంపిణీ ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళగిరి చిరువ్యాపారులకు అండగా మంత్రి నారా లోకేష్

○ చిరువ్యాపారులకు బడ్డీకొట్టు, టిఫిన్ బండ్లు, తోపుడు బండ్లు, ఇస్త్రీ బండి, ప్లాట్ఫామ్ రిక్షాల పంపిణీ

○ లోకేష్కు లబ్ధిదారులు కృతజ్ఞతాభివందనలు



**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ):** మంగళగిరి లోని చిరువ్యాపారులకు రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అండగా నిలిచి ఉపాధి అవకాశాలను కల్పించారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి కి చెందిన పలువురు చిరు వ్యాపారులకు బడ్డీకొట్టు,టిఫిన్ బండ్లు,తోపుడు బండ్లు,ఇస్త్రీ బండి, ప్లాట్ఫామ్ రిక్షాలను పంపిణీ చేశారు.

1వ వార్డుకు చెందిన సూపూరి వెంకటేశ్వరరావు, నవులూరుకు చెందిన మొహమ్మద్ సలాలుద్దీన్లకు టిఫిన్ బండ్లు అందజేశారు. 22వ వార్డుకు చెందిన షేక్ జబీనా, 5వ వార్డుకు చెందిన జగన్నాథం విజయలక్ష్మికి తోపుడు బండ్లు పంపిణీ చేశారు. 25వ వార్డుకు చెందిన పాగోలు కామేశ్వరికి బడ్డీకొట్టు, పెదవడ్లపూడికి చెందిన మువ్వా బ్రహ్మంకు ప్లాట్ఫామ్ రిక్షా, 31వ వార్డుకు చెందిన దూపాటి వెంకటేశ్వర్లుకు ఇస్త్రీ బండి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కుటుంబాలకు ఉపాధి కల్పించేలా సహాయం చేసిన మంత్రి నారా లోకేష్కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా పట్టణ పార్టీ అధ్యక్షులు పడవల మహేష్ మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే స్పందిస్తూ ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. చిరువ్యాపారులకు ఉపాధి సాధనాలు అందించడం ద్వారా వారి కుటుంబాల్లో ఆనందం నింపుతున్నారని కొనియాడారు. మంగళగిరి అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మంత్రి నిరంతరం పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, అన్నం నాగబాబు,వంగర హనుమాన్,షేక్ సుభాని, వాకా మంగారావు,వడిశా నరేష్,కోసూరి రాజశేఖర్, పోతాబత్తుల నరసింహారావు, పోలూరి నాగేశ్వరరావు, తుపాకుల సాంబశివరావు, జగన్నాధం కోటేశ్వరరావు, కొక్కెరపాటి పూర్ణ చందరరావు,తంగెళ్ళ, శివశంకరరావు, వెంకటేశ్వరరావు, దుర్గారావు,కోటేశ్వరరావు, నాగులు, నాగేశ్వరమ్మ, శ్రీనివాసరావు, పి. శంకరరావు, బిట్ర కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# ఎర్లీ బర్డ్ ఆఫర్ - ఇంటి పన్నుపై 5 శాతం రాయితీ



**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** ఎర్లీ బర్డ్ ఆఫర్ క్రింద ఇంటి పన్నుపై 5 శాతం రాయితీని ఇవ్వడం జరుగుతుందని జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి విధించిన ఇంటి పన్ను మే 31వ తేదీ లోపు చెల్లించిన వారికి రాయితీ వస్తుందని వివరించారు.

ఐనవోలు శాఖమూరు, వెలగపూడి గ్రామ పంచయతీల పరిధిలో గల వి.ఐ.టి విశ్వవిద్యాలయ యాజమాన్యం రూ. 1,26,25,845/– లు డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అందజేసి రూ. 5,89,993/– క్రింద 5 శాతం రాయితీ పొందారని, తక్కెళ్ళపాడు సైబర్ డెంటల్ కాలేజి రూ. 3,14,489/–లు చెక్ ద్వారా చెల్లించి రూ. 11,074,00/– లు రాయితీ పొందారని తెలిపారు. తెనాలి ఇంజనీరింగ్ కాలేజి సెక్రటరి జంపాల సుశీల రూ. 2,84,872/– లు చెల్లించి రూ. 9,689/– లు రాయితీ పొందారని వివరించారు. ఆయా సంస్థలు డిమాండ్ డ్రాఫ్ట్, చెక్కుల ద్వారా చెల్లించిన మొత్తాలను పంచాయతీరాజ్ సంచాలకులు కృష్ణ తేజకు శుక్రవారం అందజేయడం జరిగిందని వివరించారు. జిల్లా ప్రజలందరూ మే 31వ తేదీ లోగా ఎర్లీ బర్డ్ ఆఫర్ అవకాశం సద్వినియోగం చేసుకొని ఇంటి పన్నుపై రాయితీ పొందాలని విజ్ఞప్తి చేశారు.

## పెదవడ్లపూడిలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



○ మంత్రి నారా లోకేష్ చొరవతో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం

**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ):** మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులకు మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ పంపిణీ చేశారు. మంత్రి నారా లోకేష్ చొరవతో ఈ సహాయం అందించబడినట్లు తెలిపారు.

శుక్రవారం గ్రామంలో మొత్తం రూ. 83,184 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన ముతకన సుజాత రూ 35278/– ప్రసాద్ రూ 21000/– చిట్టిబొమ్మ హైమవతి రూ 23920/– కంచర్ల వెంకటేశ్వరమ్మ రూ 23986/– చెక్కులను అందజేశారు..

ఈ సందర్భంగా జవ్వాది కిరణ్ చంద్ మాట్లాడుతూ, "ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలబడటమే మా లక్ష్యం. మంత్రి నారా లోకేష్ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను గుర్తించి, తక్షణ సహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇలాంటి సహాయం అందించడం ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది," అని పేర్కొన్నారు. అదే విధంగా, "పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భారం తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది. అవసరమైన వారికి ఇలాంటి సహాయం నిరంతరం కొనసాగుతుంది," అని వారు తెలిపారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు తమకు అవసరమైన సమయంలో సహాయం అందించినందుకు మంత్రి నారా లోకేష్కు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు యేళ్ళ శివరామయ్య, క్లస్టర్ ఇంచార్జ్ మాదల రమేష్ బాబు, చిట్టిబొమ్మ వెంకటేశ్వరావు, నడపన దుర్గారావు, మినుగ వెంకటేష్, యోమినేని సుధాకర్,జాలాది సందీప్, బొర్రా శ్రీకాంత్,చింతల ఏడుకొండలు, షేక్ ఖాసీం, ఉల్లంగి శ్రీనివాసరావు,మళ్ళా విజయ్, కట్టా దుర్గారావు, కొప్పాక ఓంకార్, బొమ్మినేని తిరుమల, ముతకన వెంకటకృష్ణ, అద్దంకి దుర్గా, చిట్టిబొమ్మ వినయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

## గుంటూరు పార్లమెంట్ నేతల ఆత్మీయ విందు సమావేశం



○ పాల్గొన్న విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ నివాసంలో గుంటూరు పార్లమెంట్ కు చెందిన ప్రజాప్రతినిధుల ఆత్మీయ విందు సమావేశం జరిగింది. గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని పెమ్మసాని నివాసంలో జరిగిన ఈ విందు భేటీకి విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలోని తాజా రాజకీయ పరిణామాలతో పాటు గుంటూరు జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై నేతలు చర్చించారు. ప్రజాప్రభుత్వం 22 నెలల పాలనలోనే రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులు వచ్చాయని, తద్వారా యువతకు పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. జిల్లాలో పార్టీ బలోపేతంపైనా నేతలు సమాలోచనలు జరిపారు. ఈ సమావేశంలో గుంటూరు ఎంపీ, కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు మహ్మద్ నసీర్, బూర్ల రామాంజనేయులు, తెనాలి శ్రావణ్ కుమార్, గల్లా మాధవి, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, గుంటూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు పిల్లి మాణిక్యరావు, ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సంఘటిత, అసంఘటిత కార్మికుల ప్రయోజనాలు నెరవేర్చే ప్రభుత్వం కుటమి ప్రభుత్వం

○ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** సంఘటిత కార్మికులు అసంఘటిత కార్మికులు ఇరువురి ప్రయోజనాలకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.
స్థానిక శివాజీ చౌక్ లో శుక్రవారం తెలుగు నాడు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వేడుకల్లో పట్టభద్రులఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా పాల్గొని, టి ఎన్ టి యు సి జెండాను ఆవిష్కరించారు.
మేడే సందర్భంగా కార్మికులతో చలివేంద్రం ప్రారంభంలో పాల్గొన్నారు. తెలుగు నాడు ఆటో ట్రేడ్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు పెప్పీ గోపి కుమారుడు దేవరాజుగట్టు వరుణ్ సాయి జన్మదిన వేడుకలలో పాల్గొని కేక్ కట్ చేసి, వారితో తమ ఆనందం పంచుకున్నారు. మజ్జిగ పంపణీ ప్రారంభించారు. అనంతరం ఆటోనగర్ లో, టిఎన్ టియుసి నియోజక వర్గ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మే డె, వేడుకల్లో పాల్గొని, టిఎన్ టియుసి జండాను ఆవిష్కరించి, అన్నదాన



కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ కార్మిక, కర్షక సోదరులకు, మే, డె శుభాకాంక్షలు తెలిపారు. దేశ అభివృద్ధిలో కార్మికుల పాత్ర అపారమని, వారి శ్రమ లేకుండా ఏ రంగం ముందుకు సాగదని అన్నారు. కార్మికులు, దేశ ఆర్థిక వ్యవస్థకు బలమని, పరిశ్రమల అభివృద్ధి, , నిర్మాణ రంగ విస్తరణ ఇవన్నీ కార్మికుల శ్రమ ఫలితమేనని ఆయన అన్నారు. వారి కష్టానికి తగిన గౌరవం, గుర్తింపు లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి పలు కీలక కార్యక్రమాలు అమలు చేస్తోందని ఆలపాటిరాజా వివరించారు. కార్మికులకు భద్రత, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు పెంపు, కనీస వేతనాల అమలు వంటి అంశాల్లో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు కొత్త పథకాలు తీసుకొస్తున్నామని చెప్పారు. కర్షకుల గురించి ప్రస్తావిస్తూ, వారి శ్రేయస్సు ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ముఖ్యమైందని చెప్పారు. ప్రస్తుత కాలంలో కార్మికుల హక్కులను కాపాడటం అత్యంత అవసరమని, సమాజం మొత్తం వారి శ్రమను గౌరవించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రతి కార్మికుడి జీవన ప్రమాణం మెరుగుపడేలా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. కార్మిక శక్తి సంఘటితమై దేశ పురోభివృద్ధికి సహకరించాలన్నారు. కార్యక్రమంలో తెలుగునాడు కార్మిక సంఘ, కార్మికులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక పెన్షన్ల పంపిణీ విధానం ప్రక్క రాష్ట్రాలకు ఆదర్శం కావాలి



○ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేద్ర ప్రసాద్

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** దేశంలో ఏ రాష్ట్రంలోనూ అమలుకాని సంక్షేమ కార్యక్రమాలు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలొ సామాజిక పెన్షన్లు వృద్ధాప్య, వికలాంగ, వితంతువులకు, 4వేల నుండి 15,వేల వరకు పెన్షన్లు పంచే విధానాన్ని ముందుకు తీసుకు వెళుతున్నారని పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు.
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల ఒకటవ తేదీన వృద్ధాప్య, వితంతు వికలాంగ లబ్ధిదారులకు అందించే పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలొ శుక్రవారం 27వ, వార్డులో, పట్టబద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పాల్గొని, వృద్ధులకు పెన్షన్ అందజేశారు. పెన్షన్ పంపిణీ విధానంపై వృద్ధుల మనోభావాలను తెలుసుకున్నారు. వృద్ధ మహిళలు ప్రతి నెల ఒకటవ తేదీన తమకు లభిస్తున్న పెన్షన్, తమ అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తమకు అందిస్తున్న సహకారం పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ ప్రతి నెల ఒకటవ తేదీన, వృద్ధాప్య, వితంతు వికలాంగులకు, ఇంత పెద్ద ఎత్తున పెన్షన్లు పంపిణీ విధానం లేదన్నారు. కూటమి ప్రభుత్వంతోనే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రోత్సాహంతోనే, ఇది సాధ్యమైందన్నారు. పేదవర్గాలు ఎవరూ ఆర్థికలేమితొ, అనారోగ్యంతో బాధపడకూడదని, ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపుతో తీసుకువచ్చిన పెన్షన్ పంపిణీ విధానం, ఇతర రాష్ట్రాలకు, ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడిబోయిన హరిప్రసాద్, కోగంటి రోహిత్, రావిచిన్ని, ఈదర వెంకట పూర్ణచంద్, మాజీ కౌన్సిలర్ బోయపాటి అరుణ, అశోక్ వర్ధన్, కొల్లూరు శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా బాలా త్రిపురీ శ్రీముఖలింగేశ్వర స్వామి వారి నూతన ప్రతిష్టా మహా కుంభాభిషేక మహోత్సవం

○ రాష్ట్రంలో దేవాలయాలకు పూర్వ వైభవం తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
○ కుటుంబ సమేతంగా హాజరై మంత్రి కొలుసు పార్థసారథి ప్రత్యేక పూజలు
○ హాజరైన మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ బాలశౌరి, ఇతర ప్రజాప్రతినిధులు

**విజయవాడ (జర్నలిస్ట్ఫైల్) :** రాష్ట్రంలోని హిందూ దేవాలయాలకు పునర్ వైభవం తీసుకువచ్చి దూప, దీప నైవేద్యాలతో, ఆధ్యాత్మికతతో కళకళలాడేవిధంగా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.
కృష్ణా జిల్లా మొవ్వ మండలం కారకంపాడు గ్రామంలో బాలా త్రిపురీ శ్రీముఖలింగేశ్వర స్వామి వారి నూతన విగ్రహం, ధ్వజ స్థంభ ప్రతిష్ట, మహా కుంభాభిషేక మహోత్సవాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించామని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. మంత్రి పార్థసారథి సతీసమేతంగా కుటుంబ సభ్యులతో కలిసి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రివర్యులకు వేద పండితులు 'పూర్ణకుంభం'తో ఘనస్వాగతం పలికారు. మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఆలయ ప్రవేశం చేసిన మంత్రి, ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం హోమం, ప్రతిష్టాపన పూజల్లో పాల్గొన్నారు. అర్చకులు మంత్రి



దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనాలు పలికారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించబడిందన్నారు.
ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ... రాష్ట్రంలోని ప్రతి ఆలయాలయాలకు పూర్వ వైభవం తీసుకువచ్చి.. ధూప, దీప, నైవేద్యాలతో కళకళలాడేలా, ఆధ్యాత్మికతతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను కాపాడటమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నార చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి చేస్తున్న సేవలు మరింత విస్తరించేలా ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించినప్పుడే ప్రభుత్వానికి గుర్తింపు లభిస్తుందని, ఆలయాలు భారతీయ జీవన విధానానికి ప్రతీకలని అన్నారు. రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.
రాబోయే రోజుల్లో ఈ దేవస్థానం ఈ ప్రాంతంలోనే స్థానికంగా ఒక ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు ఆయు:రారోగ్యాలతో, పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని సంకల్పించి ఈ రాజశ్యామల యజ్ఞయం నిర్వహించినట్లు మంత్రి తెలిపారు.

**మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ కోసం ప్రత్యేకంగా పూజలు:** మంత్రి నారా లోకేష్ పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా, రాష్ట్ర ప్రగతికి ఆయన చేస్తున్న కృషి మరింత సఫలం కావాలని కోరుతూ రాజశ్యామల యాగం నిర్వహించామన్నారు. భవిష్యత్ లో ఆయన మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి రాష్ట్రానికి మరిన్ని సేవలు అందించేలా ప్రత్యేక పూజలు చేశామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్, రాష్ట్ర గౌడ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, తదితరులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## ఫుడ్ సేఫ్టీ కార్యాలయంలోని నలుగురు ఉద్యోగుల సస్పెండ్

**అమరావతి(జర్నలిస్ట్ఫైల్) :** విధుల నిర్వహణలో బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన నలుగురు ఉద్యోగులను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ సస్పెండ్ చేసింది. మంగళగిరిలోని ఆహార భద్రత శాఖ (ఇన్స్టిట్యూట్ అఫ్ ప్రివెంటివ్ మెడిసిన్) ప్రధాన కార్యాలయంలో పనిచేసే సూపరింటెండెంట్ డి. శిరీష, సీనియర్ అసిస్టెంట్స్ జి అఖిల్, సంగీతరావు, జె. సుజాత సస్పెండ్ కు గురైన వారిలో ఉన్నారు. అనధికారికంగా సెలవుపై వెళ్లడం, విశ్రాంత ఉద్యోగికి ఆర్థిక ప్రయోజనాల చెల్లింపుల విషయంలో తగిన విధంగా స్పందించకపోవడం వంటి కారణాలతో సుజాతను, విధుల నిర్వహణలో ఉన్నతాధికారుల ఆదేశాలు పాటించకపోవడం, పలుమార్లు హెచ్చరించినప్పటికీ మార్పు కనిపించక పోవడం, ఇతర కారణాలతో మిగిలిన వారిని సస్పెండ్ చేశారు. రాష్ట్రవైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఫిర్యాదులపై విచారణ జరిపిన అనంతరం నలుగురిని సస్పెండ్ చేస్తూ ఇనిస్ట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ ఇంచార్జి డైరెక్టర్, రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్ ఆదేశాలు జారీచేశారు. విధుల నిర్వహణలో అలక్ష్యంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని కమిషనర్ స్పష్టంచేశారు.

## పీఎం సూర్యఘర్ పథకం ద్వారా విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు : మంత్రి గొట్టిపాటి

**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ):** వినుకొండ నియోజకవర్గంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మరియు ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శుక్రవారం విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పట్టణంలోని 10వ వార్డు ఏబీఎం కాంపౌండ్ నందు 'ఎన్టీఆర్ భరోసా' పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం సుమారు రూ. 1.85 కోట్ల వ్యయంతో వినుకొండ కొండ రామలింగేశ్వర స్వామి గిరిప్రదక్షిణ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వినుకొండ పట్టణం ఎన్ ఎస్ పి స్థలంలో రూ. 5 కోట్ల అంచనాతో 33/11 కెవిఏ విద్యుత్ సబ్ స్టేషన్ కు మంత్రి గొట్టిపాటి రవికుమార్, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ భర్త చనిపోయిన వితంతువులకు నూతన పెన్షన్లను పంపిణీ చేస్తున్నామని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం అమలు చేస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,



పెన్షన్ల పెంపు వంటి హామీలను నెరవేర్చామని, మెగా డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో విద్యుత్ ఛార్జీలతో ప్రజలను పీడించగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ 22 నెలల కాలంలో ఒక్క రూపాయి కూడా ఛార్జీలు పెంచకపోగా, సర్దుబాటు ఛార్జీల పేరుతో యూనిట్‌కు 13 పైసల ధర తగ్గించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ప్రకటించారు. లో-వోల్టేజ్ సమస్య లేకుండా కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్ల ఏర్పాటుకు యుద్ధప్రతిపాదికన చర్యలు తీసుకుంటున్నామని భరోసా ఇచ్చారు. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని, ఎస్సీ, ఎస్టీలకు 6 లక్షల ఉచిత సోలార్ కనెక్షన్ల కోసం రూ. 1200 కోట్లు ఖర్చు చేస్తున్నామని వివరించారు. ఇదే సమయంలో జగన్మోహన్ రెడ్డి పార్టీ చేస్తున్న దుష్ప్రచారాన్ని కూటమి నాయకులు అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలని మంత్రి పిలుపునిచ్చారు. రాష్ట్రం లో పెట్రోల్, డీజిల్ కొరత లేదని ప్రతి పక్షం దుష్ప్రచారం చేస్తుందన్నారు.

**ఆర్థిక ఇబ్బందులు ఉన్నా... సూపర్ సిక్స్ అమలు చేశాం:చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ప్రతి ఒక్కటి విజయవంతంగా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకే దక్కుతుందని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు అన్నారు. తొమ్మిది లక్షల కోట్ల రూపాయలు అప్పుల భారాన్ని మోపిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థికంగా వెనక్కు నెట్టారని ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి పెద్ద సంఖ్యలో పెట్టుబడి వస్తున్నాయని, గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు వంటి చర్యలు జరుగుతున్నాయని రానున్న రోజుల్లో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని జీవి ఆంజనేయులు ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి పోలవరం ప్రాజెక్టు గానీ వెదిగొండ ప్రాజెక్టుని పూర్తి చేయకుండా కాలయాపన చేశారని కూటమి ప్రభుత్వం ప్రాజెక్టులు పూర్తి చేసే పనిలో వేగం పెంచిందన్నారు. అమరావతి రాజధానిగా అభివృద్ధి చేసి రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకొస్తామని స్పష్టం చేశారు. వినుకొండ నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి గొట్టిపాటి రవికుమార్ లకు ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు కృతజ్ఞతలు తెలిపారు. ఇది కొండ నియోజకవర్గంలో గతంలో ఎన్నడు జరగని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయని ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు వివరించారు.
ఈ కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంకు చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## సామాజిక పింఛన్‌తో ఆత్మగౌరవం



○ తూర్పులో 36 నూతన పింఛన్లు మంజూరు
○ పింఛన్లు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానిదే
○ పింఛన్లు పంపిణీ చేసిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):** సామాజిక పింఛన్లతో పేదల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నామని తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పాత గుంటూరులో సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గం లో నూతనంగా 36 పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. వారికి పింఛన్లు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. . రాష్ట్రంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పింఛన్ దారులకు మంచి రోజులు వచ్చాయని చెప్పారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో వెయ్యి రూపాయలు మాత్రమే పింఛన్లు పెంచారని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్కసారిగా వెయ్యి రూపాయలు పింఛన్లు పెంచిన ఘనత తమకే దక్కుతుందని చెప్పారు. దీంతోపాటు వ్యాధిగ్రస్తులు, వికలాంగులకు సైతం పింఛన్లు పెంచామన్నారు. గతంలోనూ రూ. 200 నుంచి 2వేల రూపాయలకు పింఛన్ పెంచిందీ తెలుగుదేశం పార్టీనేనని గుర్తు చేశారు. ఈ రోజున రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందిస్తున్నామని, సంక్షేమాన్ని ఇంటి వద్దకే తీసుకెళుతున్నామని చెప్పారు. రాష్ట్రంలో 65 లక్షలకు పైగా పింఛన్లు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసేలా నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కేవలం పింఛన్ దారులకు మేలు చేయడమే కాకుండా రాష్ట్రంలో యువత భవితకు బంగారు బాటలు వేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## సుందరమైన, ఆకర్షణీయమైన పట్టణంగా గుంటూరు మారాలి

**ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పట్టణ రూపురేఖలు మారాలని, సుందరమైన, ఆకర్షణీయమైన పట్టణంగా మారాలని కేంద్ర కమ్యూనికేషన్లు, గ్రామీణ అభివృద్ధి శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ అన్నారు. గుంటూరు నగర పాలక సంస్థ ప్రగతిపై కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం పెమ్మసాని చంద్ర శేఖర్ సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గుంటూరు పట్టణంలో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడాలని అన్నారు. సురక్షిత తాగునీరు, చక్కని పారిశుధ్యం, ఆహ్లాదాన్ని ఇచ్చే పార్కులు, మంచి రహదారులు, కాలువలు వంటి సౌకర్యాలు సమకూర్చి సుందరమైన పట్టణంగా తయారు చేయాలని పిలుపునిచ్చారు. ఆసక్తిగల పౌరులతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా వాణిజ్య సంస్థల నుండి వచ్చే చెత్త నిర్మాణ పట్ల దృష్టి సారించాలని ఆదేశించారు. పారిశుధ్యం నిర్వహణను ప్రాధాన్యతగా చేపట్టాలని అన్నారు. ప్రజా వినియోగం ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో మరుగుదొడ్లు నిర్మించాలని అన్నారు. బొంగరాలబీడు వద్ద మంచి పార్కు అభివృద్ధి చేయాలని ఆదేశించారు. శంకర్ విలాస్ ఫ్లై ఓవర్ పనులు త్వరగా పూర్తి చేయుటకు అవసరం మేరకు కార్మికులను పెంచాలని, 2027 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు వేగవంతంగా పూర్తి చేయుటకు ఉన్న ఆటంకాలను పరిష్కరించాలని ఆదేశించారు. గోరంట్ల నీటి పథకం జూన్ మొదటి వారం నాటికి ప్రారంభం కావాలని ఆదేశించారు. పోస్టర్లు, ఫ్లెక్సీలు నియంత్రణపై అవగాహన కల్పించాలని సూచించారు.
శాసన సభ్యులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ పనులు చేపట్టి



కొనసాగిస్తున్న కాంట్రాక్టర్ లను కొనసాగించడం వలన పనులు త్వరగా పూర్తి కాగలవని చెప్పారు.
శాసన సభ్యులు గల్లా మాధవి మాట్లాడుతూ కుక్కల బెడద నియంత్రించాల్సిన అవసరం ఉందని, ప్రత్యేక స్థలాలు కేటాయించాలని సూచించారు. పట్టణంలో పారిశుధ్యం మెరుగు పడాలని అన్నారు. కాలువల్లో పూడికలు తీయడం పక్కాగా చేపట్టాలని అన్నారు. ఎలివేటెడ్ సర్వీస్ రిజర్వాయర్ (ఇ.ఎస్.ఎల్.ఆర్), జీ.ఎస్.ఎల్.ఆర్ పనులు చేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా తయారు చేయాలని పిలుపునిచ్చారు.
శాసన సభ్యులు డా. బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ఇన్నర్ రింగ్ రోడ్డు వేగవంతంగా పూర్తి చేయుటకు ఉన్న ఆటంకాలను పరిష్కరించాలన్నారు. మహిళలు ఉచిత బస్సు సౌకర్యం బాగా వినియోగిస్తున్నారని, ప్రజా మరుగుదొడ్లు ఎక్కువ ఉండాల్సిన అవసరం ఉందన్నారు.
జిల్లా కలెక్టర్ సి. యం. సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ మానస సరోవరం అభివృద్ధి పనులను పి.పి.పి మోడ్ లో చేపట్టుటకు ఆలోచన ఉందన్నారు. అమృత్ 2.0 క్రింద చెరువు పునరుద్ధరణకు అవకాశం ఉందని చెప్పారు. పట్టణంలో పారిశుధ్య నిర్వహణకు శాస్త్రీయ విశ్లేషణ చేసి ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తామని తెలిపారు. పట్టణంలో జంక్షన్ ల వద్ద సుందరీకరణ చర్యలు చేపడుతున్నామని, పోస్టర్లు గోడలు మీద అతికించి పట్టణాన్ని అందవిహీనంగా చేయకుండా చర్యలు చేపడుతున్నామని వివరించారు. జంక్షన్ ల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారని, తద్వారా ప్రమాదాలు జరుగుతున్నట్లు గమనించడం జరిగిందన్నారు.
గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె. మయూర్ అశోక్ మాట్లాడుతూ పి.వి.కె నాయుడు వెజిటబుల్ మార్కెట్ నిర్మాణానికి ఆసక్తి ఉన్న వారి నుండి దరఖాస్తులను ఈ నెల 15వ తేదీ నాటికి ఆహ్వానించామన్నారు. నార్ల వెంకటేశ్వరరావు ఆడిటోరియం నిర్వహణ అప్పగించుటకు ప్రభుత్వానికి సమర్పించాలని తెలిపారు. ఎన్.టి.ఆర్ మానస సరోవరం అభివృద్ధి పనులకు డి.పి.ఆర్ ల తయారీ బాధ్యత ఎపిట్ కో కు అప్పగించమని అన్నారు. దీనిని పి.పి.పి మోడ్ లో చేపట్టుటకు ఆలోచన ఉందన్నారు. బి.ఆర్ స్టేడియం తొలగింపు, పునరుద్ధరణ., ఉద్యోగ నగర్ లో 1590 కిలో లీటర్ల నీటి పథకం, ఏ.టి. అగ్రహారంలో 16 వందల కిలో లీటర్ల నీటి పథకం ఈ ఏడాది చివరి నాటికి పూర్తి చేయుటకు చర్యలు తీసుకున్నామని వివరించారు. తాగు నీటి పరీక్షలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పారిశుధ్య నిర్వహణకు రెండు వందల ఇ – ఆటోలను ప్రభుత్వం పంపిణీ చేయనుందని తద్వారా పారిశుధ్యం మెరుగుదలకు మరింత అవకాశం కలుగుతుందని అన్నారు. కాలువల నిర్వహణ రూ. 3.67 కోట్లుతో చేపడుతున్నామని తెలిపారు. దోమల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాత్రి పారిశుధ్య నిర్వహణ ప్రయోగాత్మకంగా చేపట్టామని తెలిపారు. జరిగిన పనులకు సంబంధించిన బిల్లులను ఆడిట్ తేదీలను అనుసరించి అప్ లోడ్ చేస్తున్నామని తెలిపారు. వేసవి తీవ్రత దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.
ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి, నగరపాలక సంస్థ కమిషనర్ పర్యవేక్షక ఇంజనీర్ వెంకటేశ్వర రావు, చీఫ్ మెడికల్ అధికారి డా. శాంతి లత, చీఫ్ టౌన్ ప్లానింగ్ అధికారి రాంబాబు, ప్రజా ఆరోగ్య శాఖ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస్, ఆర్ అండ్ బి పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస మూర్తి, విద్యుత్ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ లు సి. హెచ్. రమేష్, ఎం. శ్రీనివాస రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జలవనరుల శాఖ పర్యవేక్షక ఇంజనీర్ వెంకట రత్నం, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467